అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజనీ వాం తామరమందునే వాడండి!

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని చర్మవ్యాధులకు
60 సంవత్సరములుగా పేరొందినది!

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 79 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 19-6-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

భారీయంత్రాలతయారీకి కర్మాగారాలస్థాపన

పచ్చే సంవత్సరం మార్చిలో ఎన్నికలు

నెహ్రూ వివరణ: డిశంబరులో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

సరోరా, (ఉత్తరప్రదేశ్), జూన్ 17: వచ్చేసంవత్సరం మార్చిలో ఎన్నికలు జరుగుతాయని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఉత్తర మండల కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పల్లడించినట్లు తెలుస్తోంది.

కాంగ్రెసు పక్షం తరఫున ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వికరణను డిశంబరు 15 వ తేదీ లోపుగా కేంద్ర ఎన్నికల సంఘం తయారుచేస్తుందని కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలిపారని తెలిపింది.

ఎన్నికల కార్యక్రమంపై రెండు రోజులుగా రహస్య సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అధ్యక్షత వహించారు. సరియైన అభ్యర్థుల నిర్ణయంలో ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు కీలక పాత్ర వహించాలనీ, ఇలాంటి సమావేశాలు దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో కూడా జరగాలనీ ఈ సమావేశాలలో ప్రధానమంత్రి [illegible] అయన [illegible] కాంగ్రెసు, కేంద్రప్రభుత్వం [illegible] ఇవే ప్రధానం అని [illegible] కార్యదర్శి శ్రీ [illegible] అన్నారు. ఈ సమావేశాలకు [illegible] ఉత్తర [illegible], మండల్ మహార్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్ష కృతజ్ఞతలు తెలిపారు.

గ్వాలియర్ వద్ద బందిపోటు ముఠా

పోరాటంలో ఒక పోలీసు మృతి

గ్వాలియర్, జూన్ 17: మొరేనా జిల్లా గోదుపూర్ గ్రామసమీపంలో బందిపోటు దొంగల ముఠాకి పోలీసు దళానికి జరిగిన సంఘర్షణలో ఒక పోలీసు మరణించాడు. మరొకరికి గాయాలు తగిలాయి.

దొంగల ముఠాను తరుముతూ వస్తున్న పోలీసు దళంలో 30 మంది పోలీసులు ఉన్నారు. దొంగల ముఠాకు పేరుపడ్డ నాయకుడు రూపా నాయకత్వం వహించాడు. వీరు మొత్తం 85 మంది. ఇరు పక్షాల మధ్య సుమారు ఒక గంట పేపు పోరాటం జరిగింది. దొంగల ముఠాలో ఒకనికి గాయాలు తగిలాయి. గాయపడిన వాడిని దొంగలు మోసుకొని వెళ్ళారు.

రెండు మూడు మాసాల్లో ఏర్పాటు చేస్తున్నారని కృష్ణమాచారి ప్రకటన

మూలికల్లోంచి పాశ్చాత్య ఔషధాల తయారీకి

ఉత్పత్తిదారుడూ లాభాన్ని పొందాలి

శ్రీ మురార్జీహితవు

బొంబాయి, జూన్ 18: దేశంలో అధికోత్పత్తి జరగాలంటే ఉత్పత్తిదారుడు లాభాలలో తగినంత వాటా పొందాలని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

వేలకొద్దీ వర్తకుల సమావేశాన్ని ప్రారంభిస్తూ వస్తువు ధరల జాబితాలో అతి పనికిరానివీ, వాణిజ్యం పరిగా సాగడానికి ఇది ఎంతో అవసరమనీ, ఆయన అన్నారు. లాభాలు పూర్తిగా విభాగించేటట్లు వ్యాపారులు చూడాలనీ, వాణిజ్యసంఘాలతో వర్తకులు సహకరించాలనీ ఆయన అన్నారు.

ఈ సంఘ అధ్యక్షుడు శ్రీ రామజాన్ కిలాచంద్ స్వాగతం చెప్పారు.

అస్సాంలో నూనె పరిశోధన

న్యూఢిల్లీ, జూన్ 18: అస్సాం నూనె పరిశ్రమ సంస్థ పరీక్షు చేస్తున్న ఒక నూతినుంచి నూనె ఉద్భవించి నూనె జలలు కనిపిస్తున్నాయని ఈ సంస్థ ప్రకటించింది. సుమారు రెండు మైళ్లలోతు ఇసుకరాతి ప్రదేశాన్ని తవ్వి ఈ పరిశోధన చేస్తున్నారు. ఎంత నూనె ఉత్పత్తి అయ్యేదీ ఇంకా తెలియదు.

రష్యన్ నిపుణుల సహాయం

న్యూఢిల్లీ, జూన్ 18: భారీయంత్రాల నిర్మాణానికి మన దేశంలో అవకాశాలను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, రెండు మూడు మాసాల్లో ప్రభుత్వం ముఖ్యమైన చర్యలు తీసుకోగలదనీ పరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పత్రికా సమావేశంలో ప్రకటించారు.

పాశ్చాత్య దేశాలలో కృత్రిమ ఔషధాల తయారీ మాదిరే, మన దేశంలోకూడా రక రకాల ఔషధాలను తయారు చెయ్యడంకోసం మన దేశంలో దొరికే అనేకమూలికలలోనుంచి సత్రజని చేరిన రసాయనాలను తీసే పరిశ్రమ విషయమై రష్యన్ నిపుణులు ఒక నివేదిక అందచేశారనీ, ఇంతవరకూ తెలియని ఎన్నో కొత్తవిషయాలు ఈ నివేదిక వల్ల తెలుస్తున్నాయనీ, ప్రభుత్వం ఈ సందర్భంలో పరిశీలన జరిపిస్తుందనీ శ్రీ కృష్ణమాచారి తెలియచేశారు.

యంత్ర నిర్మాణ పరిశ్రమలో భారత ప్రభుత్వం అనేక రకాలు స్థాపించదల్చుకుందని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

వస్త్రాలు నారమిలుల యంత్రాల పునరుద్ధరణకోసం ప్రభుత్వం కుమ్మాలు యిస్తే, యంత్ర పరిశ్రమకి ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

పరిశ్రమలలో ఆధునిక యంత్రాలను నెలకొల్పడానికి ప్రోత్సహించి ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఎంత నూనె ఉత్పత్తి అయ్యేదీ ఇంకా తెలియదు.

మూలికలలోంచి సత్రజని చేరిన రసాయనాలు తీయడానికి రష్యన్లు కొన్ని పద్ధతులు సూచించారట.

బహుశా ప్రభుత్వం త్వరలో నే భారతీ నిపుణుల్ని కొందర్ని రష్యా పంపి, అక్కడ వారం చేస్తున్నారో తెలుసుకుంటున్నారు. ఉక్కు కర్మాగారంలో మూడిరే ఈ పరిశ్రమలూ జరగవచ్చున్నాయి. తరవాతి సాంకేతిక సహాయాన్ని రష్యానించి పొందవచ్చునన్నారు.

అల్యూమినియం

మన దేశంలో మరొక అల్యూమినియం కర్మాగారం నెలకొల్పే విషయంలో పరిశీలనకు కొందరు అమెరికన్ నిపుణులు రెండు మూడు నెల్లో భారతదేశం వస్తున్నారు. హీరాకుడ్ లో వ్యాపారులు నెలకొల్పుతున్న పదివేల టన్నుల తయారీ కర్మాగారం కాక అదనంగా నెలకొల్పుతే రష్యనూట. ఇక్కడ స్థాపించాలా ఇంకా నిర్ణయించలేదు కాని, మరిఅల్యూమినియం దొరికితే టుకంటె పుష్కలంగా విద్యుచ్ఛక్తి లభ్యమయ్యేటట్ల నెలకొల్పడం మాత్రం జరుగుతుందన్నారు.

ఉత్పత్తి పరికరాల నిర్మాణం కర్తవ్యం భారీ పరిశ్రమల మంత్రి (శ్రీ ఎం. యం. పి) పై ఉంటుందని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. భారీ ఉక్కు కర్మాగారం నెలకొల్పే బాధ్యత జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థపై ఉంటుంది.

ఉక్కు పరిశ్రమ అప్పుడే వృద్ధి అవుతుందని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. 1956 లో 15 లక్షల టన్నుల పైగా ఉక్కు దిగుమతి అవుతుందని అందరూ వేశారు. ఉక్కు ఇనుము కూడా విస్తారం దిగుమతి అవుతోంది. జూలైనించి ఓడిలలో రావడం ఆరంభమౌతుంది. 5 లక్షల టన్నుల సిమెంటు దిగుమతి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

వివిధ ప్రాంతాలలో సమానంగా పారిశ్రామికాభివృద్ధి జరిగేలా దూడడానికి ఉక్కు ఇనుములకు రైల్వే రేటు సడ్డ ధరలు సమానంగా నిర్ణయించారు.

ఉక్కు ఉత్పత్తి సంస్థ

రెండో ప్రణాళికలో పరిశ్రమలు ఉక్కు తయారుచెయ్యడం మొదలయ్యే సమయానికి, దేశంలోని ఉక్కు కర్మాగారాల్ని వ్యవహారాలన్నిటినీ సమీకరించడం కోసం ప్రభుత్వం ఉక్కు ఉత్పత్తి సంస్థ నొకదాన్ని స్థాపించవచ్చని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. కార్మిక సిబ్బంది సంస్థకూడా ఒకటి స్థాపించాలని పరిశ్రమలు, వాణిజ్యశాఖ ఆలోచిస్తోందన్నారు. ఇది పరిగా కొనసాగితే, మిగతా శాఖలు కూడా అటువంటివి స్థాపిస్తాయన్నారు.

బ్రియోనీలో నెహ్రూ టిటో నజీర్ సమావేశం

సైనిక కూటాల్లో చేరని దేశాలను సన్నిహితంచేసే ప్రయత్నం

న్యూఢిల్లీ, జూన్ 17: జూలై 18, 19 తేదీలలో యుగోస్లావియాలో బ్రియోని ద్వీపంలో శ్రీ టిటో, శ్రీ నెహ్రూల మధ్య జరగనున్న సమావేశంలో ఈజిప్టు ప్రధానమంత్రి శ్రీ నజీర్ గూడా పాల్గొనగలరని, వీరు ముగ్గురూ సైనిక కూటాలలో చేరని రాజ్యాలను మరింత సన్నిహితం చేయడం విషయమై సమాలోచనలు జరుపుతారనీ తెలుస్తున్నవి.

అమెరికా అధ్యక్షుని అకస్మాత్తు మూలంగా శ్రీ నెహ్రూ కార్యక్రమంలో మార్పులు రాకపోతే ఈ ముగ్గురి సమావేశం అనుకున్న కార్యక్రమం ప్రకారం జరుగుతుంది. ఇంతవరకూ అమెరికానుంచి శ్రీ నెహ్రూ కార్యక్రమాన్ని మార్చినట్లు వార్తరాలేదు.

శ్రీ నెహ్రూ జూలై 18 న యుగోస్లావియాకు వస్తారు. ఆ మర్నాడు శ్రీ నజీర్ తో కలిసి కెయిరోకు బయలుదేరి పోతారు.

బ్రియోనిలో జరగనున్న ఈ సమావేశాలు చాలా ప్రముఖమైనవిగా వుంటాయని రాజకీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మూడు ఖండాలలోని మూడు మహా తటస్థరాజ్యాల నాయకులు ఇక్కడ కలుసుకుంటున్నారు. శ్రీ నెహ్రూ అమెరికా ప్రయాణం సాగితే అక్కడి నుంచే నేరుగా పారిస్ వచ్చి, అక్కడి నుంచి బ్రియోని వస్తారు. మార్షల్ టిటో రష్యాలో పర్యటించి వస్తారు.

అందువల్ల ఈ చర్చలకు ఒక సమగ్రత, ఒక వైశిష్ట్యము ఏర్పడుతుందన్నారు వీరు తెలుపుతున్నారు.

కెయిరోనుంచి వస్తున్న వార్తలను బట్టి గూడా బ్రియోనీలో ఈ ముగ్గురి నాయకుల మధ్య సమావేశాలకి ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో తటస్థ రాజ్యాల సమీకరించడాన్ని గురించీ, శాంతియుత సహజీవన విధానంలో అలాగే కృషికల అవకాశాలనూ చర్చిస్తారు. అందువల్ల మంచి ఫలితాలు కలుగుతాయని ఆల్ హామ్ అనే ఈజిప్షియన్ పత్రిక వ్రాస్తున్నది.

నెహ్రూ-నజీర్ మంతనాలు

రాజకీయేతర సమస్యల ప్రాధాన్యం

కెయిరో, జూన్ 18: ఈజిప్టు ప్రధాన మంత్రి శ్రీ నజీర్, రష్యా విదేశాల మంత్రి శ్రీ షెపిలోవ్ మధ్య సంభాషణలు ముగిసాయి.

శ్రీ షెపిలోవ్ ఇక్కడికి నిన్న వచ్చారు. ఇప్పటికి రెండుసార్లు ఈయన ప్రధాన మంత్రి శ్రీ నజీర్ తో మాట్లాడారు. తిరిగి ఇవ్వాళ కూడా మాట్లాడుతారు. ఇందులోపం షెపిలోవ్ తనకు వేరే వున్న పనులనుగూడా చూసుకుంటున్నారు.

నిన్నటి సమాలోచనల అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ షెపిలోవ్ "ఓ! బ్రహ్మాండంగా జరుగుతున్నాయి" అన్నారు.

ఈ సమాలోచనలు శుక్రవారం అయిన తరువాత శుక్రవారంనాడు అధికారికంగా ఒక ప్రకటన వెలువడుతుంది.

ఈ సమాలోచనలలో రాజకీయ సమస్యలన్నా ఆర్థిక సమస్యలు ఎక్కువగా చర్చిస్తున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఈజిప్టు అభివృద్ధి పథకాలకు రష్యా సహాయం చేసేందుకు సిద్ధంగా వున్నదని శ్రీ షెపిలోవ్ చెప్పారట.

సెల్ నదిమీది అస్వాన్ ఆనకట్ట పథకం గూడా వీటిలో ఉన్నది.

అయితే శ్రీ నజీర్ ప్రపంచబ్యాంకు డైరెక్టర్ డాక్టర్ యూజిన్ బ్లాక్ తో చర్చలు జరిపిన తరవాత ఒక నిర్ణయానికి వస్తారని భావిస్తున్నారు. డాక్టర్ బ్లాకు మంగళవారంనాడు కెయిరోనుంచి యిక్కడకు చేరుతుంటారు.

శ్రీ షెపిలోవ్ శ్రీ నజీర్ తిరిగి శుక్రవారం కలుసుకుంటారు.

శ్రీ దేశ్‌ముఖ్ మళ్లీ రాజీనామా

ఢిల్లీ, జూన్ 18: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్ ముఖ్ మళ్లీ రాజీనామాను ప్రధానమంత్రికి అందచేశారని తెలుస్తున్నది. ఈ తడవ ఆ రాజీనామాను ఆమోదిస్తారనీ అయితే ప్రధాని లండన్ నుంచి తిరిగి వచ్చేదాకా ప్రదేశ్ ముఖ్ పదవిలో ఉంటారనీ తెలుస్తున్నది.

ఉక్కు ఉత్పత్తి సంస్థ

రెండో ప్రణాళికలో పరిశ్రమలు ఉక్కు తయారుచెయ్యడం మొదలయ్యే సమయానికి, దేశంలోని ఉక్కు కర్మాగారాల్ని వ్యవహారాలన్నిటినీ సమీకరించడం కోసం ప్రభుత్వం ఉక్కు ఉత్పత్తి సంస్థ నొకదాన్ని స్థాపించవచ్చని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. కార్మిక సిబ్బంది సంస్థకూడా ఒకటి స్థాపించాలని పరిశ్రమలు, వాణిజ్యశాఖ ఆలోచిస్తోందన్నారు. ఇది సరిగా కొనసాగితే, మిగతా శాఖలు కూడా అటువంటివి స్థాపిస్తాయన్నారు.

ప్రభుత్వంతో దగ్గర సంబంధం కూడదు

కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీ నెహ్రూ సలహా

సరోరా, జూన్ 17: ప్రభుత్వంతో సన్నిహిత సంబంధం కాంగ్రెసు కార్యకర్తలకు కూడదనీ, ఇంగ్లండు, రష్యాలలో అధికార పక్షాలు అవలంబించే పద్ధతులకుమధ్యే విధానాలను మన దేశంలోని కాంగ్రెసువారు అవలంబించాలనీ కాంగ్రెసు కార్యకర్తలకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ సలహా ఇచ్చారు.

కాంగ్రెసుకార్యకర్తల సమావేశంలో శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు: "ప్రభుత్వానికీ, కాంగ్రెసు పక్షానికీ ఉండవలసిన సంబంధాన్ని గురించి కొన్ని నిబంధనలను రూపొందించడం కష్టమైన పని. ఇంగ్లండు వంటి దేశాలలోని కన్సర్వేటివ్, కార్మిక పక్షాలకు పరిపాలనా వ్యవస్థలో సంబంధం చాలా తక్కువ. రష్యా, చైనావంటి దేశాలలో ప్రభుత్వం అంటేనే కమ్యూనిస్టు పక్షం. ఈ ఉభయ దేశాల విధానాలకు మధ్య మార్గాన్ని అనుసరించినట్లయితే ప్రజాస్వామ్య సంప్రదాయాలకు, పద్ధతులకూ భంగం కలగని రీతిగా కాంగ్రెసుపక్షం ప్రభుత్వంపై తగిన ప్రాబల్యాన్ని కలిగిఉంటుంది. కాంగ్రెసు సంస్థలన్నీ న్యాయంగానూ విశాల భావంతోనూ ప్రవర్తిస్తున్నాయని ప్రజలకు నమ్మకం కలిగేటట్లు ప్రవర్తించాలి. దేశంలో కలుగుతున్న మార్పులకనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు వ్యవహరించాలి. శాస్త్రులలో కలిగిన అభివృద్ధివల్ల, లక్ష్యాలు కూడా మారాయి. మారిన పరిస్థితులలో ఏ రాజకీయపక్షమైనా ఉండదలిస్తే ఆ మార్పులకనుగుణంగా ప్రవర్తించాలి. జాతీయ, అంతర్జాతీయ సమస్యలను చర్చించడానికి కాంగ్రెసు సేవకులు సమావేశాల ఏర్పాటు చేయాలి. పుస్తకాలను చదువుతూ ప్రజలతో సన్నిహిత బంధాన్ని పెంపొందించుకోవాలి."

"పంచవర్ష ప్రణాళికలలోని జాతీయ విశేషాన్ని, జాతీయ విస్తరణ కార్యక్రమాలలోని దేశాలకి కాకుండా కాంగ్రెసు పంథకు కూడా మేలుకలగనున్నది. పంచవర్ష ప్రణాళిక కూడా ఒక నిర్మాణ కార్యక్రమమే. దీని సాధనకు కృషి చేసే కాంగ్రెసు ప్రతిష్ఠ అధికం కాగలదు. ఇందులో కాంగ్రెసు ఇవతలు పాల్గొనకపోతే, ప్రజలకు వీరు దూరమై, కాంగ్రెసును బలహీనం చేసినవారు కాగలరు. ఈ ప్రణాళికను గురించి కాంగ్రెసు సంస్థలు చర్చించాలి."

"భారతదేశంలో స్త్రీల పరిస్థితిని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలి. ఎన్నికల దృష్ట్యాకూడా ఇది ఎంతో అవసరం. అల్పసంఖ్యాకులకు తగిన రక్షణలను కలుగజేయడంలో కూడా

[5 వ పేజీ 5 కాలం చూడుడు]

పచ్చే సంవత్సరం మార్చిలో ఎన్నికలు

నెహ్రూ వివరణ: డిశంబరులో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

సరోరా, (ఉత్తరప్రదేశ్), జూన్ 17: వచ్చేసంవత్సరం మార్చిలో ఎన్నికలు జరుగుతాయని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఉత్తర మండల కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పల్లడించినట్లు తెలుస్తోంది.

కాంగ్రెసు పక్షం తరఫున ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల వికరణను డిశంబరు 15 వ తేదీ లోపుగా కేంద్ర ఎన్నికల సంఘం తయారుచేస్తుందని కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలిపారని తెలిపింది.

ఎన్నికల కార్యక్రమంపై రెండు రోజులుగా రహస్య సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ అధ్యక్షత వహించారు. సరియైన అభ్యర్థుల నిర్ణయంలో ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షులు కీలక పాత్ర వహించాలనీ, ఇలాంటి సమావేశాలు దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో కూడా జరగాలనీ ఈ సమావేశాలలో ప్రధానమంత్రి [illegible] అయన [illegible] కాంగ్రెసు, కేంద్రప్రభుత్వం [illegible] ఇవే ప్రధానం అని [illegible] కార్యదర్శి శ్రీ కృష్ణమాచారి అన్నారు. ఈ సమావేశాలకు [illegible] ఉత్తర [illegible], మండల్ మహార్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్ష కృతజ్ఞతలు తెలిపారు.

వైనాలో సహకార వ్యవసాయం

కెయిరో, జూన్ 17: చైనాలో మూడేళ్ల నుంచి కమూనాలు తప్పక సహకార వ్యవసాయ పద్ధతిని అవలంబించాలి. ఈ పనులలో ఈ రాష్ట్రం 90 వ్రాశాతం పూర్తయిందని ప్రభుత్వం అంగీకరిస్తున్నది. అంటే చైనాలో పున్న 13 కోట్ల రైతులలోను 1080 లక్షల మంది వ్యవసాయం సహకారాల్లో చేరుతున్నారు.

ఈ రకమైన సహకార వ్యవసాయం వల్ల కలుగుతున్న అభివృద్ధి చేయవచ్చునని, కొత్త పద్ధతులలో వ్యవసాయం చేయవచ్చునని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఈజిప్టులోని బ్రిటిష్ సేనల నిష్క్రమణాధ్యాయం సమాప్తి

సర్వత్రా ప్రజలు హర్షిస్తారని శ్రీ సలీం మాలిక్ అభిభాషణ

న్యూఢిల్లీ, జూన్ 17: "బ్రిటిష్ పరిపాలనలో ఉన్న దేశాల్ని సంబంధాలు ఈజిప్టు నుంచి భారీచేసి వస్తున్నాడు. అందువల్ల ఈజిప్టు చరిత్రలో ఇది చాలా ముఖ్యమైన రోజు. పంతొమ్మంతో దేశం సలమూలల ప్రజలు ఉత్సవాలు జరుపుకుంటారు" అని అయన తమ ప్రసంగంలో అన్నారు.

క్రొత్త ప్రభుత్వం వల్ల తరువాతి తమ కార్యక్రమంలో కలిగిన మార్పులను శ్రీ మాలిక్ యీ విధంగా వివరించారు: "ప్రాథమిక విద్యాసౌకర్యాలు ఉచితంగా లభించేందుకు ప్రభుత్వం పథకాలు కల్పించింది. విశ్వవిద్యాలయాలను, కళాశాలలను నెలకొల్పుతున్నారు. భూ సంస్కరణలను అమలు పరచి దేశంలో ఎకరానికి 200 ఎకరాలకు మించినభూమి వుండకుండా చేశారు. వ్యవసాయ పన్నులకు అనుబంధంగా సహకార సంఘాలను నెలకొల్పారు. పారిశ్రామికంగా కూడా దేశం అభివృద్ధి పొందుతోంది. అయితే పశ్చిమదేశాలు కల్పించే నిధులవల్లా చెప్పుకోదగ్గ మార్పులేమీ జరగలేదు. ఈ వారు దేశంలో ఎటు చూచినా స్థైర్యం తొణికిస లాడుతోంది. ఆర్థికంగా ఈ కార్యక్రమాలను అమలు జరపడమేగాక, ఈజిప్టు ప్రభుత్వం, భారత ప్రభుత్వంవలె సర్వ స్వతంత్రమైన విదేశాంగవిధాని అవలంబించేందుకు ప్రయత్నిస్తోంది. జాతీయ ప్రయోజనాభివృద్ధికి స్వతంత్ర విదేశాంగవిధాన అవసరమని మా ప్రభుత్వం భావిస్తోంది."

ప్రజలు నా అండన ఉన్నారనే ధైర్యంతోనే వెళ్లుతున్నాను

ఐకమత్యం అవసరమని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

దేవాయ్, (ఉ. ప్ర), జూన్ 17: భారత ప్రజలు ఐక్యతంతో నా అండన ఉన్నారన్న నిశ్చయంతోనే నేను విదేశాల పర్యటనకు వెడుతున్నాను అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇక్కడ బహిరంగసభలో అన్నారు.

దేశంలో ఐకమత్యం క్షీణుమ్యాన్ని ప్రస్తావించి అయన ఇలా అన్నారు: "ఒకజాతి కక్షి, ప్రభావాలకి అజాతిలో ఉంటే ఐకమత్యం కొలబడవలసిందే. భారతదేశంలో ఐకమత్యం ఉంటే, అంతర్జాతీయ సమావేశాలలో భారతదేశ ప్రతినిధిగా నా మాటలకు విలువ ఉంటుంది. ప్రపంచ శాంతిసాధనకు భారతదేశ మందేశాన్ని ఇతర దేశాలకు అందచేయడానికి నన్ను ఉత్తేజపరచే విధంగా భారతదేశప్రజలు వర్తించాలని కోరుకుంటున్నాను."

"అంతర్జాతీయ సంఘాలలో భారతదేశం ప్రత్యేకస్థానాన్ని ఆక్రమించింది. ఈ దేశం అనుసరిస్తున్న కొన్ని మూల సిద్ధాంతాలే ఇందుకు కారణం. ఈ సూత్రాలపైనే ప్రజల మందుకు నడుస్తూ, తమలో ఐకమత్యాన్ని పెంపొందించుకోవాలి. ప్రస్తుతం భారతదేశం గురుతర కార్యాల నిర్వహణలో మునిగిఉంది. ఇతర దేశాలను యాచించి, పాగిడి ఈ కార్యాలను సాధించలేము.

దేశం అభ్యుదయపథంలో నడవడానికి అక్కడి ప్రజలు ధైర్యంతో కష్టించి పనిచేసినప్పుడే. పూర్వం మనం జరిపిన స్వాతంత్ర్యపోరాటానికీ, ప్రస్తుతం జరుగుతున్న అభ్యుదయ పోరాటానికీ ఎంతో భేదం ఉంది. ఈ రెండింటికీ కొంత సామ్యం ఉంది. రెండు పోరాటాల్లోనూ ముఖ్యంగా కావలిసింది ఐకమత్యం. కుల, మత, భాషా ప్రాంతీయ విభేదాలు లేకుండా భారతీయులు పుత్రులుగా తమను తాము గౌరవించడం అలవరచుకోవాలి. ఐకమత్యం లేనందువల్ల కలిగిన పరిస్థితిని మనం పూర్వం అనుభవించాం. అది మనకు గుణపాఠం కావాలి. మతి భాషా ప్రాంతీయ తత్వాలను లేపి. ప్రజలను తప్పుత్రోవచూపే వారు జాతి ఐకమత్యానికి ఆటంకికులు. కాంగ్రెసు, పుట్టినప్పటి నుంచి భారతి దేశ ఐక్యతకు కృషి చేసింది. ఆ ఐకమత్యం వల్ల కలిగే ప్రయోజనాలకు మనం దూరం కావాలి."

"బొంబాయి, కలకత్తావంటి కొన్ని కొన్ని ప్రదేశాలలో భాష పేరుతో కొట్లాటలు జరుగుతున్నాయి. భారతదేశంలోని భాషలన్నీ ప్రతి వానికీ చెందుతాయి. ఒక భాష వారు మరో భాష వారితో డబ్బులాడు కొనడం తప్పు. ఒకప్రాంతాన్ని ఒకరాష్ట్రంలో

[5 వ పేజీ 4 వ కాలం చూడుడు]

భారత జపాన్ వాణిజ్య ఒడంబడిక స్థితి

ఎగుమతి చేసే ఇనుముకు బదులు ఉక్కు అడగాలని ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 18: జపాన్, భారతదేశాల వాణిజ్య ఒడంబడిక రద్దు అయ్యే పరిస్థితిలో ఉంది కాని ఇంకా రద్దు కాలేదని భారత వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ ఆయన ఈ విషయాలు తెలియజేశారు: "ఏ మరుక్షణమైనా క్రొత్త ఒడంబడికను చేసికొనే దేదీ జపాన్ ప్రభుత్వం యిప్పటి వరకూ భారతప్రభుత్వానికి తెలియపరచలేదు. ఈ విషయంలో జపాన్ దేశమే ముందుకు రావాలి. ఆదేశంతో ఒడంబడిక చేసికొనే అర్హతలను ప్రారంభించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా వుంది."

"భారతదేశం ఎగుమతి చేసిన ముడి ఇనుముకు బదులుగా ఉక్కును పంపించమని భారతదేశం జపాన్ ప్రభుత్వాన్ని కోరవచ్చు. ముడి ఇనుము యొక్కుకు పంపడానికి బోలెండు ఇదివరకే అంగీకరించింది. జపాన్ విషయంలో కూడా ఇలాంటి నిబంధన ఉంచాలని ప్రయత్నాలు జరిగినా, వీలవోన్ని ఎగుమతి చేయాలన్నా ఇలాంటి నిబంధనలను అమలు చేయడం సాధ్యము కాకపోవచ్చు."

ఓవర్సీర్స్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులు (పరీక్షలు అయినా కొద్దిమార్కుల లేదాతప్పిపోయినా) యీ కోర్సును స్వయంగా లేక పోస్టుద్వారా చదివి నుదరాము, ఆంధ్ర ప్రభుత్వములు జరుపు సివిల్ ఇంజనీరింగు టెక్నికల్ పరీక్షలకు పోవచ్చును. పోస్టుద్వారా చదివేవారికిన్నీ ప్రాక్టికల్ ట్రేనింగు గలదు. పోస్టలన్నవి. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారానికి ఒక రూపాయి ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి ఆఫ్ ఇంజనీరింగు, 97, న్యూమాయాకన్‌పేటి, చింతాద్రిపేట మద్రాసు-2 వారికి ఎం. ఓ. ద్వారా పంపాలి. మీ పేరు, అడ్రసు ఎం. ఓ. కూపన్ మీద విడి అక్షరాలతో స్పష్టంగా వ్రాయాలి.

పి. జి. బింగు మూర్తిరావు బి.ఎస్.సి., బి.ఇ. ఏ.ఎం.ఐ.ఇ. (ఇండియా (ప్రిన్సిపాలు)

కాలేజి 25-6-56 న ప్రారంభమగును.

ఓవర్సీర్స్ - డ్రాఫ్ట్స్ మన్ కోర్సు

సిటి టెక్నికల్ కాలేజి

పీ. బాలు రోడ్డు - విజయవాడ - 3.

ఎస్. ఎస్. ఎల్. సి. గాని పెట్రిక్యులేషన్ గాని (ప్యాస్ అయినా, తప్పిపోయినా) ఈ కోర్సు స్వయముగాగాని, లేక పోస్టుద్వారాగాని చదవవచ్చును. గవర్నమెంటులోగాని, లేక యితర సంస్థలలో గాని నెల 1 కి రు. 100 నుండి 280 వరకు సంపాదించగలరు. ప్యాపయినవారికి ఉద్యోగములు సంపాదించుటకు కాలేజీ గ్యారంటీగా పోయపడును. మా కాలేజీలో చదివి ప్యాపయిన విద్యార్థులు మాటికి 95 నుండి ఉద్యోగములలో కలరు. ప్రాస్పెక్టసు, అడ్మిషన్ ఫారములకు ఒకరూపాయి మనియార్డరుద్వారా పంపవలయును. కాలేజి 18-6-56 న ప్రారంభమగును.

ప్రిన్సిపాల్.

ప్రకటన

ఈలంకలో (తూ. గో జిల్లా) ఆంధ్రపత్రిక, సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ కాళి. వెంకట వీరభద్రరావుగారిస్థానే శ్రీ చింతాపిరెడ్డిగారిని 16-6-1956 నుండి నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అమ్మకమునకు

ఆధునిక వసతులతోను, ప్రక్కన ఒక చిన్న యిల్లున్ను గల భవనము, త్రాగు నీటి సౌకర్యముతో అనుకూలముగా నున్నియగల ఆరుగదులతో కరములు పొలము, అమ్మబడును. వివరములకు, పోస్టుబాక్సు నెం. 200, హైదరాబాదు.

ప్రకటన

శ్రీ వెంకటేశ్వర ఆర్ట్సు కాలేజి, తిరుపతి 18-6-56 తిరిగి ప్రారంభము. దినపత్ర కోర్సులలో విద్య గరుపబడును.

ఇంటర్మీడియట్:
పార్టు I: ఇంగ్లీషు.
పార్టు II: సంస్కృతం, తెలుగు, అరబిక్, హిందీ.

పార్టు: III:
1. లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ.
2. బయాలజీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ.
3. ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, లాజిక్.
4. ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, సైకాలజీ.
5. ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, బ్యాంకింగ్.
6. లెక్కలు, అకౌంటెన్సీ, బ్యాంకింగ్.
7. అకౌంటెన్సీ, బ్యాంకింగ్, ఎలిమెంట్స్ ఆఫ్ కామర్సు.

బి. ఏ.
పార్టు: I ఇంగ్లీషు.
పార్టు: II సంస్కృతం, తెలుగు.
పార్టు III: 1 హిందీ
2 బయాలజీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ.
3 ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, లాజిక్.
4 ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, సైకాలజీ.
5 ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, స్పెషల్ తెలుగు.
6 ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, సంగీతము.
7. ఇండియన్ హిస్టరీ, లాజిక్, సంగీతం. 8, 9 అయిటములు ఎస్. వి. యూనివర్సిటీ వారిచే అఫిలియేషన్ మంజూరు చేయబడిన పక్షంలో అమలుపరుపబడును.

బి. ఏ. డిగ్రీ కోర్సులు: ఎస్. వి. యూనివర్సిటీ వారిచే అఫిలియేషన్ మంజూరు చేయబడిన పక్షంలో అమలుపరుపబడును.
పార్టు I ఇంగ్లీషు.
పార్టు II తెలుగు, హిందీ, సంస్కృతం, అరబిక్.
పార్టు III - 1 హిస్టరీస్ ఆండ్ ఎకనమిక్స్ (ఎకనమిక్స్ మెయిన్)
2 సంగీతము.

ప్రిన్సిపాల్, పద్మావతీ స్త్రీల కాలేజీకి దరఖాస్తు ఫారముల ఖరీదు క్రింద ఎనిమిది అణాల పోస్టలు ఆర్డరున్నూ, ఒక అణా పోస్టేజి బిళ్లయున్నూ జత పరిచి దరఖాస్తు పెట్టుకున్నవారికే దరఖాస్తు ఫారములు పంపబడును. నుంచి సౌకర్యములతోను సరసమైన ఖర్చులతోను హాస్టల్ వసతి గలదు.

పురుషుల ఎస్. వి. ఆర్ట్సు కాలేజీలో డిగ్రీ కోర్సులకు విద్యార్థినులు కూడా చేర్చుకోనబడెదరు.

బి. కాం. పు కాలేజి అఫిలియేట్ చేయబడింది. బి. ఏ. పార్టు III తెలుగు, పార్టు III సంస్కృతములకు అఫిలియేషన్ నిమిత్తం దరఖాస్తు చేయబడింది.

శ్రీ పద్మావతి స్త్రీల కాలేజీకి అనుబంధించివున్న హాస్టలులో విద్యార్థినులు చేర్చుకోనబడెదరు.

(సం) పి. అన్నారావు,
ఎడ్మినిస్ట్రేటివు ఆఫీసరు.

టి. టి. దేవస్థానములు మరియు కాలేజీ కరెస్పాండెంటు.

మారౌతు నరసింహారావు విగ్రహం

శ్రీ రంగాచే ప్రతిష్ఠ

తెనాలి, జూన్ 18: త్యాగదృష్టిని అలవరచుకొని గ్రామాల ప్రజల అభ్యున్నతికి అవిరళ కృషి చెయ్యాలని పేరకలపూడి గ్రామంలో శ్రీ శ్రీ మారౌతు నరసింహారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ ఎన్. జి. రంగా నిన్న అన్నారు.

తెనాలి తాలూకా కాకిపాక సమీప భవ అధ్యక్షుడు శ్రీ యడ్లపాటి వెంకటరావు, కార్యదర్శి శ్రీ జెటి జాగేశ్వరరావు, శ్రీయుతులు యలవర్తి శ్రీరాములుచౌదరి, శరణు రామస్వామి చౌదరి, పావులూరి ఆనందయ్య మొదలైనవారు వెంటరా శ్రీరంగా పేరకలపూడి గ్రామానికి విచ్చారు. గ్రామస్థులు స్వాగతం చెప్పారు.

కాసనసభ అధ్యక్షుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు పతాకోత్సవం చేశారు. శ్రీ శ్రీ శ్రీ మారౌతునరసింహారావు కంచు విగ్రహాన్ని శ్రీ రంగా ఆవిష్కరించిన తరువాత శ్రీ శ్రీరాములు అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ అత్తోట రత్నం భాగవతార్ పద్యాలు చదివారు. శ్రీరంగాకు గ్రామ కాంగ్రెసు, కిసాన్ సమ్మేళనం తరపున శ్రీజేవీ చిట్టిబాబు స్వాగత పత్రాలను సమర్పించారు.

పార్టీలతో నిమిత్తం లేకుండా రైతుల అభివృద్ధికి కృషిచేసిన వ్యక్తి శ్రీ నరసింహారావు అని సభాధ్యక్షుడు ప్రకటించారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పసిగిల్ల సత్యనారాయణ, కిసాన్ సమ్మేళనం అధ్యక్షుడు శ్రీ యడ్లపాటి వెంకటరావు ప్రసంగించిన తరువాత శ్రీ నరసింహారావు గుణగణాలను ప్రకటించుతూ శ్రీ ఎన్. జి. రంగా ఇట్లా అన్నారు: "సాంతి గ్రామంలోని పారి మన్నలను అందుకోవటం కష్టం. శ్రీ నరసింహారావు స్వగ్రామ ప్రజల అభిమానాన్ని, తాలూకా ప్రజల అభిమానాన్ని సంపాదించడం విశేషం."

ఆ తరువాత రాజకీయాలను ప్రస్తావించి శ్రీ రంగా ఇట్లా అన్నారు: "రైతులకోసం కాంగ్రెసునుంచి మేము బయటికి వెళ్లాము. దేశంకోసం రైతులు కాంగ్రెసులో ఉన్నారు. కాంగ్రెసును వదలి రైతులు మారాలేదు. అందువల్ల ఉభయులూ గత ఎన్నికలలో ఓడిపోయినాం. మా ఉద్యమాలతగాదాల వల్లనే కమ్యూనిస్టులు గెలవడం జరిగింది. ఇప్పుడు అదంతా మారిపోయింది."

"కాంగ్రెసుకు ఇతోధికంగా బలం సమకూర్చడానికి అందరం సమైక్యంగా కృషి చెయ్యాలి. స్వకీయ అలవరచుకుని స్వార్థం త్యజించుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చెయ్యాలి."

కంచు విగ్రహాన్ని తయారు చేసిన శిల్పి డు 116 శ్రీ మాదినేని దుర్గాప్రసాదరావు బహూకరించారు. సభకు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ గౌతు లచ్చన్న సందేశం పంపించారు. శ్రీ రంగాకు మూడు పవిత్రాలను శ్రీ మారౌతు సుబ్బారావు బహూకరించారు.

తూర్పు గోదావరి గ్రామోద్యోగులు

కాకినాడ, జూన్ 16: రాష్ట్ర సంఘం ఆదేశం చేసినదనుసరించి, పర్చూరి లెక్కలు తయారు చేయకూడదని, తూర్పు గోదావరిజిల్లా గ్రామోద్యోగుల సంఘ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశం, రాజా కృష్ణంరాజా (కాసనసభ్యుడు) అధ్యక్షతన, శ్రీ ఇంద్ర సహకారాన్యాంకు ఆవరణలో నిన్న జరిగింది. కాసనసభ్యుడు శ్రీ ఎ. గోపాలరావు ప్రారంభోత్సవం చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ పైడా వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వెంకటరత్నం (ప్రభృతులు గ్రామోద్యోగుల బాధక బాధకాలను గురించి మాట్లాడారు.

రాష్ట్ర సంఘం మే 29 తేదీ సమావేశంలో తీర్మానం చేసినప్రకారం రాష్ట్రసంఘం తిరిగి అజెండా చేపరకూ పర్చూరి లెక్కలు త్రాయకూడదని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఒంగోలు, జూన్ 16: తూర్పు తాలూకా టంగుటూరు పొగాకు వర్తకుడు శ్రీ పోతుల రంగయ్య ఫ్యాక్టరీ పట్టనిబంధనలను ఉల్లంఘించిన నేరానికి, పాపట అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ డి. ఎ. సుబ్బారావు ఒంగోలు కోర్టులో వి చారించి 1000/- జరిమానా విధించారు.

ఒంగోలు లేబరు ఇన్స్పెక్టరు శ్రీ జి. రామకృష్ణారెడ్డి, యీ కేసు పెట్టి, ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

నోటిఫికేషన్

మునిసిపల్ ఆయుర్వేదవైద్యశాలలో భాయమైన మెడికల్ ఆఫీసరును నియమించుటకు '80-9-42 తేదీ గల నెం. 3020 పి. హెచ్., జి. ఓ.లో సవరణ చేయబడిన 11-10-35 తేదీ గల నెం. 2651, పి. హెచ్., జి. ఓ ప్రకారము అర్హతలుగల ఆయుర్వేద వైద్యులనుండి యీ క్రింద సంతకముచేసిన వారికి 4-7-1956 తేదీలోపున అప్లికేషను పంపవలసినదిగా ప్రకటించడమైనది.

(సం) సి. వి. సుబ్బయ్యచౌదరి,
కమిషనరు.

మునిసిపల్ ఆఫీసు, కాకినాడ, 14-6-56.

నారాయణదాసు

హరికథాపితామహుని బాల్యగాథలు

[శ్రీ యామిజాల పద్మనాభస్వామి]

'నే నెందుకు నన్నిక్కరానని తెలిసియు
నా ముదునలి పినన్మాన కుంటి.'
'ఈ గడుసు పెట్టెవాని నెట్లేలె దీవు
రెంట్రాగుడు తిండి మెట్టంటు వేల్ప!'

— 'వేల్పువంద'

ఏడెన్మిది యేండ్ల ఈడున దాసుగారు కొందరికి సంబంధ బాంధవ్యాలు అవావాసిన శతకం ఇది. వారి ఏళ్ళే అరోయేట వలువడి ఈ కావ్యం పర్యోపనిషత్సారంలా ఉంది. ఈ గ్రంథం శ్రీ నారాయణదాసుగారిని మహా తపస్వినిగా, వేదవేదాంత వేత్తగా, పరిణతి బుద్ధీంద్రియుడుగా ప్రదర్శిస్తుంది. ఆటలో, పాటలో, మాటలో, పోరాటంలో, పాటలేని యోధుడు హరికథా పితామహుడని అనుకోక తప్పదు.

'యే సుష్కాధ్యయనా సక్తా।
యే చశాస్త్ర విచింతకాః।
సర్వ వ్యసనినో మూఢాః;।
యః క్రియా వాన్ స పండితః॥'

అన్న చేర్చినా, ఎంత చర్చించినా ప్రయోజనం లేదు. చెప్పినదానిని చేసిన వాడే పండితుడవుతాడు. ఈ రహస్యాన్ని స్వయంగా ఒప్పుకొనే ధైర్యం అందరికీ ఉండదు.

'ఎలజాగమిందనే యొప్పట్ల జాళన్ను,
పైవారి యిదుము జాబ్రతుకుజాన్ను,
కొంకక తిని త్రాగి క్రొవ్వుటజాపని,
యేల్కలన్ డ జాకెందున వని,
నను నేబాగడుకొంట జాపుట్టువు
తేనులు,
లాంతిరోప్పకు జాతలంపు రసులు
ఎల్లరికన్న నేనే యెక్కువనుకొందు,
నే సిగ్గెడనీ తెనసిల్లుదుందు,—

(వేల్పువంద).

* * *

"ఎందుకురా ఏడుస్తున్నావు?" అని తండ్రి ఏడెనిమిదేళ్ల పసిబాబుని అడిగితే, "కామారావు మాడుజాన్నా! ఎలా బక్కోడో అని "ఊ...ఊ..." అని ఏడుస్తాడు... "ఎందుకురా బక్కోడు?" "జా బొమ్మ తీసుకున్నాడు జాన్నా! అది అడిగితే బక్కోడు.." ...జాన్...అంటే...తండ్రి విభారణ చేయడం, కొడుకు జవాబు చెప్పడం అయిపోయింది. గబగబా తండ్రి పిల్లలోకి వెళ్లి రామారావుని పొమ్మన్నాడు అని ఒక చెంపకాయ కొట్టేసి, బొమ్మ తీసుకొని వస్తాడు. ఇది ముదిరితే గద్దకాయ పాకం, తీరిపోతే నారికేళపాకం అయి ఊరుకుంటుంది. కానీ తన కొడుకు రామారావుని ఏమనేశాడో? ఏమని తిట్టాడో అదంతా ఒకంతటబయటపడదు.

తాను చేసిన తప్పు చెప్పడం ఎంతో హృదయం పరిపక్వమయిన మహాను భావుడికి గాని చెల్లదు.

* * *

నారాయణదాసుగారి బాల్యదశే సర్వసామాన్య మైనది కాదు. రణరంగ భీముడని బిరుదు పేయించుకొని జీవితం గడపిన అతిరథుడు. అజ్ఞాతలో గానీ, మారౌతుమహుల ఊరు 'పిడిసీల'లో గానీ ఆయన ఉంటున్నప్పుడు, పిల్లి పట్టే ఒంటరిగా రావడం సహి. కట్టుకొన్న బట్టలు తురాతునక లయిపోయి పీపు మీదా, ముఖం మీదా బొణిపిట్టలు ఉండేవి. ఇక పిల్లలు ఏ ఒకరిద్దరో వారం పదిరోజులుదాకా సూర్యనారాయణ పేరుచెప్పితే చాలు, బల్లుల్లా మంచాలకి అంటిపెట్టుకు పోయేవారు. రకరకాలైన పిట్టలు, సంగీతాలు ఎత్తడం, మల్లయుద్ధం సూరన్నకి 'సహవాసములు.' వాటిలో ఎరిశైనా చెయ్యాలాలో మెలతిపడితే, ఆటలో అరటి పండు, పాటలో పనసపండు. అప్పటికీ బాళ్లు ఊరుకోక సిగపట్ల గోత్రంలోకి వస్తే, "సింధం తాం పితరః" పాడేసి, మూడు ముక్తాయింపులూ ముక్తాయించి "సప్తసంఖ్య" హారాయణ సంతుగానా చేయించేసి, ఇంటికి రావడమే! తాటాకికే 'పిడిసీల'లో దాసుగారి చిన్నపాటి ఆటపాటలు చమత్కారంగా చెప్పుకుంటారు. వివే అసత్యం చెప్పడం మాత్రం కిట్టదు. "ఎందుకు కొట్టావు సూరన్నా మా వాణ్ణి" అంటే "వాడు కొట్టితేనే నేను కొట్టా. వాడికే భుజాలున్నాయి గాని నాకు లేవా? అడుగోడానికి వచ్చినవాడు, చేతకాక కొట్టడం ఎందుకూ?" అని తెగవేసి చెప్పేవాడు. అంతేకాదు. తనతప్పు ఒప్పుకు నేవాడు గూడా. ఆ ఘట్టాన్నే ఏళ్ళే ఆరేళ్ల వయస్సున చెల్పువందలో విస్పంగా వంగా ఉద్ఘోషించారు దాసుగారు.

'కొంకక తిని తాగి క్రొవ్వుట జాపని—తాగి, క్రొవ్వుట అంటే మనకి ఏదో అసహ్యమైన స్వభావం కనపడుతుంది. కాని తిత్వం తెలుసుకుంటే మనం పొరబాటు పడ్డామని అనుకొంటాము.

* * *

విశ్వేశ్వరుడికి అవాసమైన వారణాసిలో సర్వశాస్త్ర పారంగతులయిన పండితులుకూడా 'భంగు' అనే మధురమైన పానీయాన్ని సేవిస్తారని పల్లి వచ్చినవారు చెపుతూ ఉంటారు. ఆ అభ్యాసం కళింగ దేశములో కూడా అక్కడక్కడ వుంది. ఈ తిరహీందూ దేశపు వారికీ కళింగదేశపు వారికీ అందరికీ ఈ భంగు చాలా విలువైనదే. ఏదో 'జాతిర' బయలు దేరినట్టుంటేదే. మరేమీ విశేషంలేదు. ఆయన మహారాజులలో మహారాజు. పండితులలో ప్రథముడు; కవులలో అగ్రణి. గాయకచక్రవర్తి. సహజ పాండిత్యప్రభావం, భక్తితో డించి జన్మించిన రెండవపోతన; హరికథా పితామహుడికివస్తే అంతరాడీ.

విజయనగరంలో సుంకరపిధి, లంకపిధి అని రెండు పేరుపొందిన వీధులున్నాయి. దుడుకుతనానికి నరకడతనుర్థి, దీపావళిఅమావాస్య వచ్చాయంటే మందుగుండుసామాను కొల్చడంలో అపీధులవారికి పోటీ పడేది. చిన్నరికి భయం సయ్యాటలల్లా, పోట్లాటలూ, పైపైని బళ్ళక్కర్ర తాంబూలపళ్ళకి బళ్ళక్కర్ర తలకాయ ఎగిరిపోయేస్థితికి వచ్చేవారు. ఆసమయంలో పట్నంలోవున్న రక్షక భటులాకొరకు గానీ, సంస్థానాధిపతులు గానీ తిలాయించి ఏమీచేయలేకపోయేవారు. అంతలో ఎక్కడినుండో భేరీ ధ్వనులు ఒకశక్త వినపడేది: "ఏమిట్రా అపని, ఇక ఇళ్లికిపొండి" అంటే. ఆ శక్తికి చేతుల్లో వెలుగుతున్న తారాజువ్వలుకూడా చప్పున చల్లారిపోయేవి. రెండుజట్టులకీ ముఖ్య ప్రతిపక్షమయేవారు దాసుగారు. పరే. అందరూ దండెం పెట్టి సెలవు తీసుకుంటూ "బాబూ! అని కిక్కురుమిక్కురు మనకుండా ఇళ్లికి వెళ్లిపోయేవారు. ఇంతే కాదు. ఎక్కడ యేయింట యేతిగవు వచ్చినాపరే దాసుగారికి మనవిచేసేదా? చెప్పినదానికి ఒప్పుకుంటావా? అని మన్యవర్తి అంటేచాలు. ఇంక 'ప్రతి' లేదు. దాసుగారిమాట శుగ్రీవాజ్ఞ.

* * *

పైకి చూడడానికి ఎంతో గంభీరంగా కనబడతారో అంత కనికరం కలవారు దాసుగారు. శిష్యుణ్ణి పెద్దవాణ్ణి చెయ్యాలంటే దాసుగారే చెయ్యాలి. కొందరికి ఇంట అన్నపానీయాలు ఇచ్చి హరికథలు పాఠం చెప్పేవారు. ఆ విషయం నేను వింతగా చెప్పనక్కర లేదు. వారి హరికథా శిష్యులకి చాలా నుండికి అనుభూతి విషయం అది. ఆయన మనసారా దీవించ దలచినపుడు ఆ శిష్యుణ్ణి అమాంతం మీదికి ఎత్తేసేవారు. అలాటి వారిలో శ్రీ పడమూరి నరసింహం, శ్రీ నేలి లక్ష్మీజాగాయణ భాగవతారు మొదలైన పెద్దలు ముఖ్యులు.

పట్టుదల వచ్చినపుడు ఎదుటివాడు బ్రహ్మణ్యుడైనాసరే, బ్రహ్మాండ పాయకుడైనాసరే దాసుగారి ప్రతిభా ప్రభావం ముందు అణు స్వరూపమే. ఎన్నో గానా సభలలో దాసుగారు రంగస్థలమీద హరికథాగానం చేస్తూ కొంతకేళ్ళు అయేసరికి రెండు నిమిషాలు ఊరుకుని "తమ సభలో ఉన్న పెద్దలలో (గాయకులలో) జాబాలగానంలో సలక్షణంగా స్వరం మేనేజా రావలేజా ఉంటే రండి. స్వరం చేయండి. తోడా పడిలేస్తాను," అని బొబ్బపెట్టి సవాలు చేసేవారు. కాని ఆ సవాలుకి నిలబడ్డ వ్యక్తి లేరు.

* * *

దాసుగారు ఒక్కొక్కచోట చిన్న చిన్న తమాషాలు చేసేవారు. వయసులో ఉన్న రోజుల్లో పేరీ బాబుగారితో కలిసి దక్షిణ దేశంలో పాట కచ్చేరీలు చేస్తూ చేస్తూ, మధురపల్లెకు వచ్చారు. ఎవరో ఉత్తరాది గాయకుడు వచ్చాడు. గొప్ప శారీరం; లయబద్ధుడు; సహజ సంగీత సాహిత్య సరస్వతి అని అంతా అనుకుంటూ సభ ఏర్పాటు చేశారు. ఆసామాసాగా పాడుతూ, ఆడుతూ, ముద్దుటలు చెబుతూ దాసుగారు కాలక్షేపం చేస్తున్నారు. అయితే ఆ గొంతు రవళికి అందరూ చెంబేలు పడిపోతూ కూర్చున్నారు. తలలు ఊపేస్తున్నారు. అంతలో ఒక సభ్యుడు లేచి ఆనంద భైరవి రాగం ఆలాపనచేసి ఒక పాట పాడమన్నాడు. సరే అని వెంటనే దాసుగారు ఆనంద భైరవి అందుకొని ఒక గంట ఆలాపనచేసి ఒక దరువుపాడారు. తరువాత ఆ సభ్యుడు 'అయ్యా మీరు ఆనంద భైరవికి బదులు హిందూస్థానీ భైరవి పాడేరేమి?' అని అడిగాడు. దానికి దాసుగారు తడువుకోకుండా మూడైపు ఆనంద భైరవి ఇల్లాగే పాడతాను అన్నారు. మరి ఆసభ్యుడు కిమ్మనకుండా పోయాడు. ఇంకా వీరూ ఆ ఊసుకే రాలేదు. నిజంగా దాసుగారు పాడినది హిందూస్థానీ భైరవి. జవాబు మాత్రం అంతి పెంకి తనితో చెప్పారు. ఆయనకి ఆనంద భైరవి రాకకాదు. (రోతల అంతస్తు ఏపాటిదో తెలుసుకోవాలనే అలా చేశారు.

* * *

1934 పూర్వ భాగంలో మహోపాధ్యాయ తాతా సుబ్బారాయశాస్త్రుల వారికి విజయనగరంలో మహారాజులుగారి సంస్కృత కళాశాలలో షష్టిపూర్తి మహోత్సవం జరుగుతూంది. సభలో దిగ్గజాలవంటి పండితులూ, కవులూ, గాయకులూ, ఉన్నారు. పేదికమీద సంస్థానాధీశులూ, అధ్యక్షులు ఎస్. కుప్పస్వామి శాస్త్రిగారు, రాయదు శాస్త్రిగారు ఆసీనులై ఉన్నారు. నేను కళాలనికి "ఎంట్రెన్సు" విద్యార్థిని. విద్యార్థుల తరపున నేను వ్రాసిన ప్రశంసా పద్యాలు చదివి శాస్త్రులు గారికి సమర్పించడం అయింది. ఆ వెంటనే ఉపాధ్యాయుల తరపున ఆసాన కవి భోగరాజు నారాయణమూర్తి కవి శేఖరులు అని అందవ పద్యాలు చదివి, శాస్త్రులు గారికి సమర్పించారు. తరువాత దాసుగారి రుక్మిణీకల్యాణం హరికథ. కొంతసేపటికూ అయిన తరువాత, దాసుగారు సభాసాగులను ఉద్దేశించి, "అయ్యలారా! ఓ వైయాకరణ శిఖామణులారా! ఈదాసుడి ఒక చిన్న సందేహం ఉంది మీ మన్య పక్షే స్తున్నాను. దానిని పరిష్కరించండి," అని అంటూ "పతిత్ + అంజలిః" సంధిలో "పతిదంజలిః" అవుతుందా? "ప "తింజలిః" అవుతుందా? అని అడిగారు. వ్యాకరణ విద్యాప్రవీణ ప్రవేశ పరీక్షకు వెళ్లే విద్యార్థి దీనికి సమాధానం చెప్పగలడు. పండితులవారూ పళ్ళు పలికిపలికి లేదు. కాని ఏమిలాభం? ఒక్కరికీ పెదవులు కదలలేదు. ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ కూర్చున్నారు. ఏ ఒక్కరేనా లేచి సమాధానం చెప్పగలరు. కాని ఒకే భయం! ఏమిటదీ? తిరిగి దాసుగారు ఏం ప్రశ్న వేస్తారో? ఒక పదినిముషాలు నిశ్శబ్దంగా కాలం గడిచింది. అప్పుడు దాసుగారు శాస్త్రులుగారివంక తిరిగి, "శాస్త్రిగ్రూ! విజయనగరం వ్యాకరణ శాస్త్రంలో నీవల్ల విజయనగరం అయింది..." అని గానం కొనసాగించేశారు.

* * *

సమయస్ఫూర్తికి దాసుగారికి పెట్టింది పేరు. ఆయన చరమదశలో దాక్షిణాత్యుడైన ఒక గాయకుడు పేరు పొందిన తెలుగు పట్టణాలలో తన ప్రజ్ఞ చూపి, సన్మానాలు పొందుతూ కాకినాడ వచ్చాడు. అక్కడ సంగీతశాస్త్రమునలు తగిన పత్రికా రాలు చేసి విజయనగరంలో జాగాయణదాసుగారని ఒక గాయకుడు, పెద్ద వయసువారు ఉన్నారు, వారి దగ్గరకు వెళ్లి మీరు గొప్పవారు కాండ లని ఉంటుంది అన్నారు. ఆ గాయకుడు అంతకు ముందే జాగాయణదాసుగారిని హరికథాగాయకుడుగా విన్నాడుగాని, తన ప్రజ్ఞకు ఛాలెంజ్ చేసే స్థాయి కాదు అనే ధైర్యంతో ఉన్నాడు. సరాసరి విజయనగరం వచ్చి సన్మానచేసి, తన ప్రజ్ఞలు చెపుతున్నాడు. దాసుగారి శిష్యులు గజగజా దాసుగారి యింటికి పరుగెత్తుకు వచ్చి, "గురువుగారూ! ఎవరో చాలా గొప్పవాడిలా ఉన్నాడు," అని ఉక్కిరి బిక్కిరిగా చెప్పారు. దాసుగారు చిరునవ్వుతో, "ఖంటూ అయ్యారు ఏమిట్రా! ఏమిటా గాథ రా?" అన్నారు. "కాదండీ! చాలా అద్భుతంగా లయ పట్టాడట! ఎవరెవరికో గెలిచాడట. "తనికి విజయఘంటం ఉంది," అన్నారు శిష్యులు. సరే రా నీకా మా దా అన్నారు నిండుకుండలా వలిచ కుండా.

మధ్యాహ్నం భోజనం అయ్యాక దాసుగారు వేదం బజాయించి సంగీత పాఠశాలకి వచ్చారు. ఖంటూ అయ్యారు గారు కూడా వచ్చారు. దాసుగారు అయ్యారుగారిని పరిగారంగా యోగక్షేమాలు అడిగి, "ఎన్నా సమాచారం అయ్యారూ?" అని ప్రశ్నించారు. వెంటనే అయ్యారుగారు తన చరిత్ర చెప్పి, ఒక కీర్తన పాడుతూ పుడిచేతితో ఒక తాళం, ఎడమ చేతితో ఒక తాళం వేస్తూ సమంగా పాట ముగించి, పల్లని అందుకున్నారు. అందరికీ లూసంగతి చాలా చిత్రంగాను, కష్టతరంగాను కనపడింది. "ఇది పామీ జాదిద్యా," అన్నారు అయ్యారు. "సరే జాగుండిగాని, ఆ పాటే మళ్ళీ, పాడుతూ, ఆపక తాళాలు చేతులు మార్చి వేయకున్నారు, దాసుగారు. ఆ విసుదతో అయ్యారుకి చేతులేకాదు, నోరూ ఆడలేదు, కాళ్లూ ఆడలేదు. దిక్కులు చూడసాగాడు. సరే భయపడకు. సాధన చేసుకొని మరోసారురా. బిళ్లు" అని దాసుగారు అనడమే తడవు, అయ్యారు కుకాం ఎత్తేశారు. తరువాత శిష్యులు ఇది చాలా కష్టమైన పని కదండీ అని అడిగేరు. కష్టమని కేముంది. మానవుడి బుద్ధికి తగినట్టుగా భగవంతుడు విద్యలు కల్పించాడు. "నేను విదు తాళాలు వేసి చూపుతాను చూడండి, అని ఒక పాట పాడుతూ తాళ పంచకానికి సరిపెట్టారు. అదే "పంచముఖి" అయి వారికి ప్రసిద్ధి నిచ్చింది. దాని ప్రస్తారం తేసి, వ్రాసి దాసుగారు ఇచ్చినది ప్రస్తుతం విజయనగరం మహారాజులుగారి సంగీత పాఠశాలలో ఉంది.

* * *

ఇలా వ్రాయాలంటే దాసుగారి జీవితంలో ఎన్నో అద్భుతాలు మనం లైవ సన్నివేశాలు ఉన్నాయి. వారు తమ జీవితచరిత్రలో కొన్ని వ్రాసుకొన్నారు. కాని అది ఆయన ఇరువదివాళ్లేండ్ల వయస్సువాడు అయేవరకే ఉంది. ఆ తరువాతది వ్రాయండి అని వారిని కోరితే వారంటూ ఉండేవారు కదా. "నాయనా! ఆ తరవాత నా చరిత్ర నలుమూలలా అందరికీ బాగా తెలిసినదే. నేను వేరే ఎందుకు వ్రాసుకోవాలి. కాదంటే మీ రెవరైనా వ్రాయండి" అని అనేవారు.

విష్ణుశ్వర వివాహం అనే పేరుతో నేనొక మిత్రకావ్యం వ్రాశాను. నూరు పద్యాలుగలది. దానిని దాసుగారికి వినిపించి వారి అభిప్రాయం స్వీకరించాలని ఆశ కలిగింది నాకు. ఒకనాడు ఉదయం దాసుగారి రింటికి వెళ్లాను. అప్పుడు ఆయన లలితాసహస్రం అంధ్రీకరిస్తున్నారు. నా గ్రంథం విని "ఇదుగో నా అభిప్రాయం" అని ఒక కాగితం నోటు బుక్కులోంచి చింపి అటవలదిలో.

'తెనుగు, పరులు కూడ దరి
యింమవటువి
ప్పెనుకు పెండ్లి కావ్యకృతి
కచించె

పండితోత్తముండు, సద్మనాథిస్వామి
యామిజాల కుల పయోంబుధిశశి.'

అని వ్రాసియిచ్చారు. నేను పండితోత్తముడినా? నా కేమీ రాదు అన్నాను. కానప్పు. "ఇలా ఎందరినో యువకుల్ని ప్రోత్సహించేవారు దాసుగారు. నేటికి పదునైదేండ్ల క్రిందటి ముచ్చట ఇది.

బహుదినాలు తిరిగి, బహు రాజ సన్మానాలందిన, బహువిధ మహారాజ భోగాలనుభవించి, బహు భాషావేత్తయి, మహాకవియై ఐహిక జీవితాన్ని బంగారుకొండ చేసుకొన్న మహాత్ముడు హరికథా పితామహుడు.

ధర్మభారతి

[శ్రీ పురాణపండ రామమూర్తి]

"ధర్మం వరించి పోయింది."
"సర్మమ్యుతి జరిగింది."
"ధర్మగ్లాని యేర్పడుతోంది."

అనే వాక్యాలు అనేకుల నోటి వెంట అనుదినం వినిపిస్తూన్నవి. ఈ ధర్మ శబ్దానికగల అర్థం కొద్దిమందికి మాత్రమే తెలుసు. ధర్మం — అంటే అందరూ తమకుతోచిన అర్థాన్ని వివరించుకొని ప్రసంగిస్తూంటారు.

ఈ ధర్మానికి పదకొండు పది లక్షణాలు చెప్పారు.

'ధృతి క్షమా దమోఽస్తేయం
శౌచ మింద్రియనిగ్రహః।
ధీర్విద్యా సత్యమక్రోధో
దశకం ధర్మలక్షణం'

స్మృతికర్త మనువు ధర్మానికి చెప్పిన పది లక్షణాలు యివి. ఈ దశ లక్షణాలు క్రమము మానవధర్మము వేదమునందు ప్రచరింపబడినదే.

వేద మనగా 'జ్ఞానము' అని అర్థము. జ్ఞానము లౌకికము, అలౌకికము అని రెండు విధములు.

లౌకిక-అలౌకిక జ్ఞానం

మానవజీవితము నీతి - అనీతి అను వానిచే నిండియుండును. ఇందు నీతిని నిబంధించునది విధి, అనీతిని తిరస్కరించునది నిషేధము. ఈ విధి, నిషేధముల పూర్వరూపమును తెలియజేయునది లౌకికజ్ఞానము.

విధి, నిషేధములకు అతీతమయినదీ, అఖండ సచ్చిదానందస్వరూపమయిన అద్వైతతత్త్వసంబంధి అగు జ్ఞానము అలౌకికము.

అలౌకిక మనగా పరత్వము, అనుపమత్వాదులచే (గ్రహింపబడ లక్ష్యములకాని ఉపాయమును బోధించునది అని తాత్పర్యము.

ఈ అలౌకికజ్ఞానమును ప్రతిపాదించు వేద భాగము ఆచార్యుల (మతాచార్యుల) ప్రతిభాసంపత్తిమీద్వారమును పరిచించి మనుగ, నిర్గుణ పరమయిన ప్రయోజనములను సాధించుట కనుకూలముగ నున్నను, వేద సర్వస్వము జగత్తునకు మూలకారణమయిన సత్పదార్థ విచారణ సలుపుదనుటచే అది ఏకమే గాని అనేకము కాదు.

విధి, నిషేధాత్మకమగు లౌకికజ్ఞానము జీవితమును వివిధదశలలో క్రమబద్ధముగా నడిపించు సంకల్పముతో నిర్దేశింపబడినది. లౌకిక, అలౌకిక భేదమునే రెండు విభాగములుగ చేయబడినను వేదము విభిన్న గ్రంథరూపమున లేదు.

విధి, నిషేధములతో జీవితవిధానమును పద్ధతిపథమున తీర్చిదిద్దు వేదము కేవల బాహ్య ప్రవర్తనను బోధించునదియే గాదు; దానిలో అంతర్వాహినీరూపమున ఒకటి క్రియున్నది. అదే లౌకిక ధర్మమునికి వేరు. అధర్మమే భారతీయుని; భారతీయతనుమును నడిపించుకొనుచు వచ్చినది.

అపారుషేయం:—

త్రికాలాబాధితమయిన మనోధర్మమును వేదము ప్రబోధించునది గనుక దీనికి అపారుషేయ మనబడినది.

వేదములు పౌరుషేయములా?
అపౌరుషేయములా?

ఇది యొక మీమాంసాంశము.

వేదములు పౌరుషేయములని అనుమానమహర్షులచే వేదములు ప్రణయనబడినవి అందురు. (వేదములకు పౌరుషేయమని ప్రకల్పించుటకు ఇంకను త్రిందికి దిగజారి మాట్లాడువారు కూడా కలరు. వారి సంకుచితబుద్ధి నిట తలకుమరించ లేము.)

వేదములు నిత్యములనియు, విశాణ్మార్గి సంకల్ప మాత్రమునకే పంథరూపములనియు, ప్రజాపతి అని అభివర్ణించి యున్న వనియు పూర్వమీమాంసాదులందు కేవిశ్వాది మహర్షులు నిరూపించి అపౌరుషే

క్రమశిక్షణ నెర్పలేని విద్యాసంస్థలు

శ్రీ ముఖర్జీ విమర్శ

అహమ్మదాబాదు, జూన్ 18: పట్టి పుచ్చుకొన్నాగాని సమస్యపై సమస్యలు అలలలో విద్యార్థులు దాపరికమున్నందుకు ముఖ్యమంత్రి ముఖర్జీగారు సంతాపాన్ని ప్రకటించారు.

సర్వోదయ కళాశాల మండలి నెలకొల్పుతున్న కళాశాలకు ప్రారంభోత్సవం చేసేందుకు శ్రీ దేశాయ్ ఇక్కడికి వచ్చారు. విద్యార్థులను క్రమబద్ధంగా ఉంచలేని విద్యాసంస్థలను యత్న తీవ్రంగా విమర్శించారు.

సురావర్ది మంతనాలు

మంత్రివర్గ స్థాపన ప్రయత్నం

కరాచీ, జూన్ 17: పాకిస్తాన్‌లో మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు గల అవకాశాలను పరిశీలించేందుకు, అధ్యక్షుడు జనరల్ ఇస్కందర్ మీర్జా, యస్. యస్. సురావర్దీ పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులతో మంతనాలు సాగించారు.

రిపబ్లికన్ పక్షం, అవామీ లీగ్, కాంగ్రెసు, యునైటెడ్ ప్రోగ్రెసివ్ పక్షం, గణతంత్రవాదం, స్వతంత్రులు మొదలు ముస్లింలీగు పక్షాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం కల్పించితే మంచిదనుకుంటున్నట్లు తెలియవచ్చింది.

బొందుంగ్ విద్యార్థి మహాసభ

కులశేఖర, జూన్ 17: మే 30 నుంచి జూన్ 7 వరకు జరిగిన బొందుంగ్ లో జరిగిన ఆసియా-ఆఫ్రికా విద్యార్థి మహాసభ పాల్గొనిన ముఖ్యులేం సుమారు 50 దేశాల విద్యార్థులు ఒకచోటకు వస్తే గలగటమేనని మహాసభకు హాజరైన కొందరు ప్రతినిధులు తెలిపారు. శ్రీ అబ్దుల్లా శ్రీ ఎ. యం. మూసిన్ అన్నారు.

అనేక విషయాలలో తమకూ భారత ప్రతినిధి బర్నాలకీ అభిప్రాయభేదాలు కలిగినా చివరకు విచిత్రంగా ఏకాభిప్రాయానికి వచ్చేశారనని వారు అన్నారు.

మహాసభలో పత్రాలు అనేక విషయాలపై విభిన్న దృక్పథాలను వ్యక్తపరచినట్టి, సామ్రాజ్యవాదాన్ని, వర్ణవివక్షతను ముక్తకంఠంతో ప్రతిఘటించాలని తీర్మానం చేశారని తెలిపారు.

పూరు కార్మికులు

స్వాతంత్ర్య సాధనకు కృతనిశ్చయం

కోయంబత్తూర్, జూన్ 17: కొత్తగా ఏర్పడిన మద్రాసు మంత్రివర్గంలో పరిస్థితులను సహకరించి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు 66 కార్మిక సంఘాల ప్రతినిధులు సమావేశమై తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం కార్మికులందరూ సమైక్యతతో పనిచేయాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ మార్టిన్ ఇప్పుడు కార్మిక పక్షానికి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఆదివారం అండన్‌లో జరిగిన సమావేశం ఘనంగా జరుపబడినందువల్ల తమకు తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం

కరాచీ, జూన్ 17: ఆఫ్ఘనిస్తాన్‌లో శనివారం రోజున కలిగిన భూమి కంపించిన ఫలితంగా సుమారు 270 మంది చనిపోయారు. 190 మంది గాయపడ్డారు.

ఇక్కడ అక్కడ అక్కడ భూమి కదలిక కనుపిస్తూనే ఉంది. ధ్వంసమైన ప్రదేశాలకు సహాయక బృందాలు తరలివెళ్లాయి. తింతి రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. అందువల్ల పూర్తి వివరాలు ఇంకా తెలియలేదు.



పదవులు పదులుకునైనా బొంబాయి కోసం మహారాష్ట్ర కాంగ్రెసు ఆందోళన

పరిస్థితి విషమిస్తున్నదని దేవగిరికర్ హెచ్చరిక: రాజీనామా చేయాలని మంత్రి హీరే నిర్ణయం

పూనా, జూన్ 17: బొంబాయి నగరాన్ని మహారాష్ట్రులకు దక్కకుండా జరిగిన అన్యాయాన్ని నివృత్తిచేసి, సంయుక్త మహారాష్ట్ర ఆశయాన్ని సాధించడానికి ప్రజాస్వామ్య విహితమైన మార్గాలకే అనుసరించాలనీ, సంయుక్త మహారాష్ట్ర సమస్యపై రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితిని ప్రజలకు సత్వరమే తెలియపరుస్తుందనీ, ఇందుకోసం అవసరమైతే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తమతమ అధికార పదవులను వొదులుకోవాలనీ ఆదేశిస్తూ మహారాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఒక తీర్మానం చేసింది.

తీర్మానంపై రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఏకాభిప్రాయానికి రాలేకపోయిందంటున్నారు. బొంబాయి రెవిన్యూ మంత్రి శ్రీ బి. యస్. హీరే ఈ ఆదేశ తీర్మానాన్ని ప్రతిపాదించారు. తీర్మానాన్ని మంత్రి శ్రీ కాలేలకర్ బలపరిచారు.

రెవిన్యూ మంత్రి శ్రీ హీరే తమ మంత్రిపదవికి రాజీనామా ఇవ్వడానికి నిశ్చయించారనీ, ఇందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అనుమతి పొందడానికి రేపు బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారనీ తెలుస్తోంది.

నగరంలో ప్రసంగిస్తూ అధ్యక్షులు శ్రీ దేవగిరికర్ మహారాష్ట్ర దేశంలో పరిస్థితి అత్యంత విషమంగా పరిణమిస్తున్నదని హెచ్చరించారు.

మహారాష్ట్ర కాంగ్రెసు వాదులు ప్రభుత్వంలో అధికార పదవులకు రాజీనామా ఇస్తే, రాష్ట్రపునర్నిర్మాణ ప్రక్రియలో మహారాష్ట్రులకు చాలా అన్యాయం జరిగిపోవచ్చునంటూ రాజీనామాలు ఇవ్వరాదని మంత్రి శ్రీ చవాన్ వాదించారు.

రాష్ట్ర కాంగ్రెస్ శ్రీ హీరే తీర్మానాన్ని ఆమోదించింది. అనుకూలంగా 60 వోట్లు ప్రతికూలంగా 56 వోట్లు వచ్చాయి.

ఆమోదించిన తీర్మానం పాఠాంతరం ఇది: సంయుక్త మహారాష్ట్ర నిర్మాణంపై కాంగ్రెసు అధిష్ఠాన వర్గం తుది నిర్ణయం మహారాష్ట్ర కాంగ్రెస్‌కు గాఢవిచారం కలిగించింది.

బొంబాయి, బెల్గాం కార్వార్, ఇతర సరిహద్దు ప్రాంతాలను మహారాష్ట్రలో చేర్చవందువల్ల మరాఠీ ప్రజలకు అన్యాయం జరిగిపోయింది ఈ నిర్ణయంపట్ల మహారాష్ట్ర కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి, విచారం ప్రకటిస్తోంది.

అయితేనేం తరవాత బొంబాయి నగరవాసుల అభిమతం తెలుసుకుని అనుమన్యమను పునః పరిశీలించగలరని ప్రధాని శ్రీ నెహ్రూ వాగ్దానం ఇచ్చారు. బొంబాయి నగరం మహారాష్ట్ర ప్రాంతి అంతర్భాగం. అందువల్ల ఆనగరానికి తమ భవిష్యత్తు నిర్ణయించుకునే హక్కు ఇవ్వడం ఉచితం కాదు.

నగరంలోని అల్పసంఖ్యాకుల హక్కుల సంరక్షణ విషయంలోనూ, వివిధ వర్గాలమధ్య పారస్పరిక సాధించవలసిన విషయంలోనూ మహారాష్ట్ర కాంగ్రెసు తమ అభిప్రాయాన్ని ఆనేక మార్లు స్పష్టపరిచి ఉంది.

పరిహద్దుల్లోని మరాఠీ ప్రాంతాలను మహారాష్ట్రంలో చేర్చడానికి రాష్ట్ర కాంగ్రెసు కృషి చేయ్యాలని విశ్వాసించుకుంది. ప్రజాస్వామ్యవిహితం, శాంతియుతంకాని మార్గాలు రాష్ట్ర కాంగ్రెసు లక్ష్యాలూ, విధానాలకూ విరుద్ధమైనవి. ప్రజలు అటువంటి మార్గాలను అనుసరించకపోవడానికి రాష్ట్ర కాంగ్రెసు విజ్ఞప్తిచేస్తోంది.

మనలక్ష్యాలను సాధించడానికి ప్రజాస్వామ్య మార్గాలే అనుసరణీయం అనీ, రాజ్యాంగ ప్రకారం తుదినిర్ణయం చేసే అధికారం పార్లమెంటుకే వుందనీ, ప్రజలకు రాష్ట్రకాంగ్రెసు గుర్తుకు తెస్తోంది.

మహారాష్ట్ర ప్రాంత అభివృద్ధికి అసలు బాధ్యత ప్రజలదే. ఈ సందర్భంలో ఈ కాంగ్రెసు తన బాధ్యతలను నిర్వహించడానికి సిద్ధంగా ఉంది అయితే రాష్ట్రకాంగ్రెసు విధానాలను పూర్తిగా అర్థంచేసుకుని ప్రజలు అనుమతించినప్పుడే ఇది సాధ్యం.

ఈ దృక్పథాన్ని ప్రజలకు మహారాష్ట్ర కాంగ్రెసు వాదులందరూ వివరించవలసి.

ఈ కర్తవ్య పాలనకు అవసరమైతే కాంగ్రెసు నాయకులు తమ తమ అధికార పదవులు కూడా వొదులుకోవాలి.

ఈ తీర్మానంలో పదవులు వొదులుకోవాలనే ప్రస్తావనకల అర్థం అంతాన్ని తొలగించాలని మంత్రి శ్రీ చవాన్ ప్రతిపాదించిన సవరణ కిగిపోయింది. (సవరణకు అనుకూలంగా 56 వోట్లు, ప్రతికూలంగా 66 వోట్లు వచ్చాయి).

శ్రీ హీరే తీర్మానాన్ని రాష్ట్ర కాంగ్రెసు ఆమోదించడం, కాంగ్రెస్ యమాల అతిక్రమణ కాదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఒకరన్నారు.

జనవరి 28 న జేరేని పరాంధ్ర కాంగ్రెస్ పదవులకు రాజీనామా ఇవ్వవద్దని ఆదేశించింది; కాని ఇప్పుడు పరిస్థితులు మారిపోవడంవల్ల, ప్రజల అభిప్రాయం గ్రహించి రాజీనామా ఇవ్వాలని వారన్నారు.

రాజీనామా ప్రకటన కొద్దిరోజుకాదని శ్రీ హీరే అన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ పదవులకు రాజీనామా ఇచ్చి ప్రజలవద్దకు వెళ్ళి పరిస్థితిని బోధపరిచే కాని ప్రజలు అర్థం చేసుకోరని శ్రీ హీరే అన్నారు. మహారాష్ట్రులకు అన్యాయం జరుగుతోంటే కాంగ్రెస్ వాదులు చూస్తూ కూర్చోడం ప్రజలకు ఇష్టం లేదన్నారు.

అన్ని వర్గాల నాయకులూ దేశం అంతటా పర్యటించి పరిస్థితిని ప్రజలకు వివరించడం అవసరం అన్నారు. దేశమంతా కాంగ్రెసు దేశంలో పునరుద్ధరించడం అసాధ్యం అన్నారు.

రాజీనామా ఇవ్వడంవల్ల రాష్ట్ర పునర్నిర్మాణ కలాపంలో మహారాష్ట్ర దేశానికి అన్యాయం జరిగిపోవచ్చని మంత్రి శ్రీ చవాన్ వాదించారు. రాజీనామా ఇస్తే దేశంలో విషమ పరిస్థితి ఏర్పడవచ్చని హెచ్చరించారు.

జరుగుతున్న దానిని గురించి ప్రజలను హెచ్చరించ వలసిన సమయము వచ్చిందంటూ, మహారాష్ట్ర దేశం పరిస్థితి విషమిస్తున్నదని అభ్యర్థుడు శ్రీ దేవగిరికర్ అన్నారు. మహారాష్ట్రుల పట్ల ఇతర రాష్ట్రాల పానుభూతి అంతరించింది. అయితే ఈ పరిస్థితికి ఎవరినీ నిందించడం లేదన్నారు. పరిస్థితులకు తాము చాలా దుఃఖిస్తున్నామన్నారు.

శ్రీ చవాన్ ప్రసంగాన్ని బట్టి ఆ విధముగా ఇక్కడ భావిస్తున్నారు.

మంత్రి శ్రీ హీరే మాత్రం రాజీనామా ఇవ్వడానికి నిశ్చయించారట. ఇందుకు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం అనుమతి అడిగడానికి శ్రీ హీరే రేపు బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు.

బొంబాయి శాసనసభ అధిపతి (స్పీకర్) శ్రీ మంగేశ్‌కర్ పదవికి రాజీనామా ఇవ్వగలరని తెలుస్తోంది.

మరుక్షణం ప్రకారం రాజీనామా ఇవ్వాలని వివరించారు.

రాజీనామా ప్రకటన కొద్దిరోజు కాదని శ్రీ హీరే అన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ పదవులకు రాజీనామా ఇచ్చి ప్రజలవద్దకు వెళ్ళి పరిస్థితిని బోధపరిచే కాని ప్రజలు అర్థం చేసుకోరని శ్రీ హీరే అన్నారు. మహారాష్ట్రులకు అన్యాయం జరుగుతోంటే కాంగ్రెస్ వాదులు ఊరికే చూస్తూ కూర్చోడం ప్రజలకు ఇష్టం లేదన్నారు.

అన్ని వర్గాల నాయకులూ దేశం అంతటా పర్యటించి పరిస్థితిని ప్రజలకు వివరించడం అవసరం అన్నారు. దేశమంతా కాంగ్రెసు దేశంలో పునరుద్ధరించడం అసాధ్యం అన్నారు.

రాజీనామా ఇవ్వడంవల్ల రాష్ట్ర పునర్నిర్మాణ కలాపంలో మహారాష్ట్ర దేశానికి అన్యాయం జరిగిపోవచ్చని మంత్రి శ్రీ చవాన్ వాదించారు. రాజీనామా ఇస్తే దేశంలో విషమ పరిస్థితి ఏర్పడవచ్చని హెచ్చరించారు.

జరుగుతున్న దానిని గురించి ప్రజలను హెచ్చరించ వలసిన సమయము వచ్చిందంటూ, మహారాష్ట్ర దేశం పరిస్థితి విషమిస్తున్నదని అభ్యర్థుడు శ్రీ దేవగిరికర్ అన్నారు. మహారాష్ట్రుల పట్ల ఇతర రాష్ట్రాల పానుభూతి అంతరించింది. అయితే ఈ పరిస్థితికి ఎవరినీ నిందించడం లేదన్నారు. పరిస్థితులకు తాము చాలా దుఃఖిస్తున్నామన్నారు.

బొంబాయి శాసనసభకు స్వతంత్ర అభ్యర్థి ఎన్నిక

బొంబాయి, జూన్ 17: బొంబాయి నగరంపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపట్ల అసమ్మతి మూటగట్టుకుంటూ బొంబాయి రాష్ట్ర శాసనసభా సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి, తిరిగి ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన శ్రీ నావర్ బరూచా ఎన్నికయారు. వీరికి ప్రజాసోషలిస్టుపార్టీ మద్దతిచ్చింది. పత్రికార్యులు ముగ్గురు వ్యవధి దాటిన తరువాత తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్నందువల్ల వారికిమధ్య కొన్నిసోట్లు పడ్డాయి.

ఉపఎన్నిక ప్రశాంతంగా జరిగిపోయింది. మొత్తం 54 శాతమంది వోటర్లలో నాలుగోవంతుమాత్రమే పాల్గొన్నారు.

బొంబాయి స్థితికి నాగపూర్ కాంగ్రెసు ఆమోదం

నాగపూర్, జూన్ 17: బొంబాయి నగరంపై కేంద్ర పరిపాలన విధిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనలపట్ల ఆమోదం ప్రకటిస్తూ, కాంగ్రెసు అధిష్ఠానవర్గం వాదానికి అభిప్రాయాలతో కొందరు మహారాష్ట్ర నాయకులు విస్తృతప్రచారం చేస్తున్నారని విమర్శిస్తూ నాగపూర్ నగర కాంగ్రెసు సంఘం ఒక తీర్మానం చేసింది.

మహారాష్ట్రానికి నాగపూర్ ను రాజధానిగా చెయ్యాలని కోరుతూ మరొక తీర్మానంచేశారు.

కొత్త మహారాష్ట్రంలో విదర్భ ప్రాంతానికి ప్రాంతీయసంఘం స్థాపించాలని కోరుతూ ఒక తీర్మానంచేశారు.

హైదరాబాదు మండలం ఆర్. ఎం. ఎస్. సంఘం

హైదరాబాదు, జూన్ 16: హైదరాబాదు తింతి తపాలా మండలంలోని ఆర్. ఎం ఎస్. ఉద్యోగుల సంఘ సభ్యులు యీ నెల 10 వ తేదీన సమావేశమై ఈ దిగువ వారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ అంబాదాస్ రావు (శాసనసభ్యులు) ఉపాధ్యక్షులు: శ్రీయుతులు గణేశ్‌ప్రసాద్, భియా జుద్దీన్, మహమ్మద్ ఉస్మాన్. కార్యదర్శి: శ్రీ ఎన్. అప్పాస్వామి, సహాయ కార్యదర్శులు: భీజంగ్ సింగ్, ఆర్. నారాయణ, కోశాధిపతి: శ్రీ జౌలత్ ప్రసాద్. సహాయకోశాధిపతి: శ్రీ బాలమల్లయ్య, నిర్వహణ కార్యదర్శులు: శ్రీయుతులు అజీజ్ ఖాన్, వలీఫుద్దీన్. ఆడిటర్: శ్రీ పి. ఆర్. నాయక్.

ఏప్రిల్‌లో సెకరించిన సుంకాలు

1956 ఏప్రిల్‌లో భారతదేశంలో సేకరించిన రేవు సుంకాలు, సరిహద్దు సుంకాల మొత్తం రూ 1209 లక్షలు, కాగా నిరుడు అదేరోజులో వసూలు అయిన మొత్తం రూ 1214 లక్షలు.

మొత్తం సుంకాల ఆదాయంలో కిందటేడు ఏప్రిల్ లో రూ 968 లక్షలు దిగుమతి సుంకాలకింద వసూలు కాగా, ఈసారి ఏప్రిల్‌లో రూ 1048 లక్షలు దిగుమతి సుంకాలకింద వసూలయింది. నిరుడు ఈ ఏడు ఇదేకాలంలో వసూలుఅయిన దిగుమతి సుంకాలు మొత్తం వరుసగా రూ 227 లక్షలు, రూ 154 లక్షలు.

కిందటేడు ఏప్రిల్ లో ఎగుమతి సుంకాలద్వారా రూ 1096 లక్షలు వసూలుకాగా, ఈ ఏడు రూ 1209 లక్షలు వసూలు అయింది.

పత్తి వాయిదా వ్యాపారం

బొంబాయి, జూన్ 16: జనవరి 25 వ తేదీ నుంచి బొంబాయి వాయిదా వ్యాపారపు మార్కెట్టును తిరిగి ప్రారంభించే విషయమై కొంతకాలంగా వాయిదా వ్యాపారపు మార్కెట్టుసంఘం పరిశీలన జరుపుతోంది. ఈ పరిశీలన ఫలితంగా సంఘపు నియమ నిబంధనలను కొన్ని సవరణలు అమలుజరిపారు.

పెదకొత్తపల్లిలో శిక్షణాశిబిరం

జిల్లాకలెక్టరు సలహా

ఒంగోలు, జూన్ 16: నుద్దిపాడు సమీపమున కొత్త కేంద్రం అధ్యక్షుడు. యీ నెల 11 నుంచి 18 వరకూ, పెదకొత్తపల్లి గ్రామంలో గ్రామనాయకుల శిక్షణాశిబిరాన్ని నిర్వహించారు గుంటూరుజిల్లా కలెక్టరు, శ్రీ ఎన్. భగవాన్‌దాస్ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రంలో గ్రామనాయకుల శిక్షణ శిబిరాలు నడుపబడుతున్నాయి. శ్రీ సర్దార్ ఖాన్ జిల్లా ప్లానింగు ఉద్యోగి శ్రీ ఎల్. మూలకొండయ్య, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ పి. పి. రెడ్డి, ప్రభృతి ప్రముఖులు, ప్రారంభోత్సవానికి హాజరైనారు.

కలెక్టరు, ప్రారంభోత్సవం జరుపుతూ, కార్యక్రమం సమస్యలు కొద్దిఅవడం చేత నాయకులుగా తయారవడం, తేలికగానుంటేది. యిప్పుడు మనుష్యులు అనేకంకావడమేగాక, అది జటిలమై పనిగూడా అవడంచేత, నాయకత్వం అంత సులభసాధ్యంగాలేదు అన్నారు.

గ్రామనాయకులకు యీ శిక్షణ యిస్తున్నారంటే, గ్రామాలలో పాగా వేయడమనేలాగో చెప్పుతున్నారు. అంతేగాని, గ్రామాల ప్రజలకు, మిమ్మల్ని నాయకులుగాచేసి పెత్తనం కట్టబెట్టాలని గాదన్న సంగతి గమనించండి. గ్రామనాయకత్వం శిక్షణపొందిన ప్రతి ఒక్కరు, ఉత్తమ పౌరుడుగా తయారు అవడమేగాక, తనవల్ల, గ్రామస్థులకు, సంపూర్ణ ప్రయోజనం కలిగేట్లు చూడాలి, అని కలెక్టరు సలహాయిచ్చారు.

గ్రామ నాయకులు, గొలుసులో లింకులవంటి వారని, స్వయంసహాయం, స్వశక్తిపై ఆధారపడుట, యితర గ్రామస్థులకు ప్రబోధించాలని, శ్రీ భగవాన్‌దాస్ హెచ్చరించారు.

గ్రామనాయక శిక్షణ శిబిరాల సంచాలకుడు శ్రీ సర్దార్ ఖాన్, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో పాల్గొనిన పనులను గురించి, అభివృద్ధి కార్యక్రమాలలో, గ్రామనాయకుల పాత్రను గురించి వివరించారు.

ఈ శిబిరంలో 82 మంది పురుషులు 19 మంది స్త్రీలు శిక్షణ పొందారు. వీరిలో 7 గురు పంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులున్నారు. మిగతావారిలో కొందరు ఉపాధ్యాయులు, మరికొందరు, రైతుసంఘాల ప్రతినిధులు.

వ్యవసాయం, పశుపోషణ, సాంఘికవిద్య వీటికి సంబంధించిన, ప్రదర్శనలు యేర్పాటు చేశారు. జిల్లా వ్యవసాయాధికారి, శ్రీ వి. హనుమంతరావు, పశువైద్యశాఖ అధికారులు వివరించారు. శ్రీ జి. వెంకటశాస్త్రి ఎరువుల వినియోగాన్ని తెలిపారు.

సమాజ అభ్యుదయం కార్యక్రమంలో స్త్రీలు నిర్వహించాల్సిన ధూమపాన నిషేధ సమితి విలియం ప్రసంగించారు.

గ్రామ నాయకులకు శిక్షణ ఇచ్చేందుకు శ్రీ వి. వెంకటేశ్వర్, పశుపోషణకు సంబంధించిన వివిధ వివరాలు తెలియజేశారు.

ప్రణాళిక, అభివృద్ధిశాఖ డిప్యూటీ కమీషనరు శ్రీ జి. సింహాద్రి, యీ శిబిరాన్ని సందర్శించి, సమితి సభ్యుల క్లబ్ కు ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా వైద్యాధికారి, ఆరోగ్య రక్షణగురించి, జిల్లా విద్యాధికారి, పంచవర్ష ప్రణాళిక గురించి, శ్రీ కె. లక్ష్మయ్య ఆరోగ్యవిధులను గురించి, సమాజ విద్యాధికారి, సహకార సంఘాల ప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగించారు.

బీహారులో వరదలు

దర్భాంగాజిల్లా గ్రామాలముంపు

పాట్నా, జూన్ 17: దర్భాంగా జిల్లాలో జనాబాబాళ్యంగల సుమారు రెండువందల చదరపుమైళ్ళ మేర కోసీ నది వరదల్లో మునిగిపోయింది.

వేలకొద్దీ ఎకరాల పంట ధ్వంసమైపోయింది. మాధేపూర్, ఫూల్ పరాస్ తాలూకాలలో పల్లపుప్రాంతాల గ్రామాలలో పూరిళ్లు కొట్టుకుపోయాయి. పూరిళ్ళ కప్పులు నీటిమీద తేలుతున్నాయి.

ఉత్తర బీహారు నదులన్నీ గంగానదిలో కలుస్తాయి. అందువల్ల భాగల్‌పూర్, పట్నా, బేగుసరాయ్ ప్రాంతాలలో వరదలు మిక్కుటంగా ఉన్నాయి. ఈ వరదలు సుల్తాన్‌గంజ్ వద్దనున్న పీతమణంలోనైనా ముంచివేయవచ్చు. ముజఫర్‌పూర్ జిల్లాలో బాగ్మతీ, గండక్ నదుల వరదలవల్ల గ్రామస్థులు మునిగిపోతాయని ప్రజలు భయపడుతున్నారు.

వరద పరిస్థితులను సమీక్షించే నిమిత్తం కేంద్ర ఉపమంత్రి శ్రీ త్యాగి నందనమిశ్రా ఆధ్యక్షతన నిన్న దర్భాంగాలో 25 మంది శాసనసభ్యులు సమావేశమయ్యారు.

సహాయ కార్యక్రమం అప్పుడే ప్రారంభమైంది. ముజఫర్‌పూర్ జిల్లాలో అదివంగా 672 పడవలను కొన్నారు. వరదదెబ్బతిన్న పొలాలను బాగుపరిచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. సుమారు రెండువందల గొట్టపుబావులను తీశారు.

తెలంగాణ, జూన్ 18: ఇక్కడి కార్మిక మంత్రి శ్రీమతి గోల్డా మేయర్సన్‌ను విదేశాంగ మంత్రిగా నియమించారు. మొరాజీదేశాయ్ రాజీనామా కారణంగా విదేశాంగ మంత్రి పదవి ఖాళీఅయింది.

ఎన్నికలు జరగడం అసంభవం

పరిస్థితులు ఇలాగే వుంటే మహారాష్ట్ర దేశంలో ఎన్నికలు జరగడం అసంభవమని శ్రీ దేవగిరికర్ అన్నారు. స్వాతంత్ర్యం సాధించిపెట్టిన కాంగ్రెస్ నాయకుల్ని చూసే ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలు నల్ల కెంజాలు చూపుతున్నారు. కాంగ్రెసు వారికి బొంబాయి నగరంలో అవమానం జరుగుతోంది.

అయితే ప్రజలు ఓర్మివహించి కాలక్రమేణా న్యాయం చేకూరకమానదన్నారు. తాత్కాలికంగా అన్యాయం జరిగినా చివరికి న్యాయమే జయిస్తుందన్నారు.

ప్రస్తుత పరాజయం కాంగ్రెసువాదులది ఒక్కరిది కాదు. సత్యాగ్రహం చేసిన వారిది, దౌర్జన్యాలకు దిగిన వారిది కూడా.

కాని దురదృష్టవశాత్తూ మహారాష్ట్ర కాంగ్రెసులో భిన్నవర్గాలు ఏకంకాలేకపోయాయి. కనీసం ఏకాభిప్రాయానికైనా వారు వస్తే ఏదో పరిష్కారమార్గం కనపడి ఉండేది అని శ్రీ దేవగిరికర్ అన్నారు.

రాజీనామా ప్రతిపాదన బలపరుస్తూ, శ్రీ యస్. వి. గాడ్గిల్ పార్లమెంటు చేత అయినా మహారాష్ట్రులకు న్యాయం చేకూర్చడానికి ప్రయత్నించగలరని కోరారు. తమ ప్రయత్నం ఫలించని పక్షంలో బిల్లుకు ప్రతికూలంగా వోటు చెయ్యగలరని తెలియజేశారు.

ఊరేగింపుకు నిరోధం: 24 మంది అరెస్టు

రాష్ట్ర కాంగ్రెస్ సమావేశానికి ముందు కాంగ్రెస్ భవనం వద్దకు ఒక ఊరేగింపు బయలుదేరింది కాని ఈ ప్రాంతంలో ఘర్షణపై నిషేధం ఉన్నందువల్ల పోలీసు బలం వచ్చి నిరోధించింది. అప్పుడు ఊరేగింపు వెనక్కి తిరిగి, నిషేధం లేని ప్రాంతంలో శివాజీ పార్కు వద్దకు వెళ్ళింది. అక్కడ చివరి ఒక బహిరంగసభకూడా జరిగింది. ఈ సందర్భంలో పోలీసులు 24 మందిని అరెస్టుచేశారు.

రాజీనామా అనుమతి శ్రీ హీరే ఢిల్లీ ప్రయాణం

పూనా, జూన్ 17: మహారాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం అంతర్యం బోధపడక రాజకీయ వర్గాలు ఇక్కడ తికమక పడుతున్నారు. పరిస్థితి ఉపన్యాసాలనుబట్టి మంత్రులు మాత్రమే రాజీనామా ఇవ్వాలని ఆదేశించినట్లు కనపడుతుంది. అంటే రాష్ట్ర శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు తమ పదవులకు రాజీనామా ఇవ్వనక్కర లేకపోవచ్చు.

మహారాష్ట్ర మంత్రులు కూడా అందరూ రాజీనామా ఇవ్వకపోవచ్చు.

రాజీనామా అనుమతి పొందడానికి శ్రీ హీరే ఢిల్లీ వెడుతున్నారు.

ఈజిప్టు సైనిక కూటాల్లో చేరదు

రష్యాలోని రాయబారి వివరణ

లండన్, జూన్ 17: ఈజిప్టు పరిపక్వ సైనికకూటాల్లోనూ సంధుల్లోనూ చేరదని మాస్కోలోని ఈజిప్టు రాయబారి శ్రీ సయ్యిద్ మహమ్మద్ ఆజాద్ ఎల్ హుసేనీ తెలియజేశారు.

ఒకవారి, పాశ్చాత్యదేశాల కుట్రలనుంచి విముక్తిపొందినజట్టు తిరిగి మరో కూటంలో చిక్కుకుపోకుండుటకు పనిచేస్తుందని వీరన్నారు.

రష్యా, తటస్థ రాష్ట్రాలిచ్చు తోడ్పాటు నుంచి లభిస్తున్న అపూర్వ సహాయ సహకారాలను ఉదాహరిస్తూ, రష్యా, ఈజిప్టుకేగాక ప్రపంచ విధానాలు ఒకే సూత్రంమీద ఆధారపడి వున్నాయని ఎల్ హుసేనీ చెప్పారు.

రాజకీయ బాధితులకు ప్రాజెక్టు భూములు

మూల్యం చెల్లిస్తే ఇవ్వాలని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, జూన్ 18: కొత్త ప్రాజెక్టులక్రింద కాల్వల మార్గాలు తేలేవరకూ, రాజకీయ బాధితులకు భూములు కేటాయించరాదనే పూర్వపు నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చుకొన్నదని, కొంత మూల్యం చెల్లించే పక్షంలో ప్రాజెక్టుల ఆయకట్టు క్రిందికివచ్చే భూములైనాసరే రాజకీయ బాధితులకు యివ్వాలని, మొన్నటి సమావేశంలో మంత్రివర్గం నిశ్చయించారని తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలో 1700 మంది, కృష్ణాలో 600 మంది, రాజకీయ బాధితులు ఉన్నారని, మిగతా జిల్లాలలో వారినిగూడా కలిపి, సుమారు మూడు వేలమంది రాజకీయ బాధితులకు భూములిచ్చే విషయం, రుణాలు పరిష్కారం కావలసి ఉన్నది.

గ్రామనాయకులకు యీ శిక్షణ యిస్తున్నారంటే, గ్రామాలలో పాగా వేయడమనేలాగో చెప్పుతున్నారు. అంతేగాని, గ్రామాల ప్రజలకు, మిమ్మల్ని నాయకులుగాచేసి పెత్తనం కట్టబెట్టాలని గాదన్న సంగతి గమనించండి. గ్రామనాయకత్వం శిక్షణపొందిన ప్రతి ఒక్కరు, ఉత్తమ పౌరుడుగా తయారు అవడమేగాక, తనవల్ల, గ్రామస్థులకు, సంపూర్ణ ప్రయోజనం కలిగేట్లు చూడాలి, అని కలెక్టరు సలహాయిచ్చారు.

గ్రామ నాయకులు, గొలుసులో లింకులవంటి వారని, స్వయంసహాయం, స్వశక్తిపై ఆధారపడుట, యితర గ్రామస్థులకు ప్రబోధించాలని, శ్రీ భగవాన్‌దాస్ హెచ్చరించారు.

గ్రామనాయక శిక్షణ శిబిరాల సంచాలకుడు శ్రీ సర్దార్ ఖాన్, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో పాల్గొనిన పనులను గురించి, అభివృద్ధి కార్యక్రమాలలో, గ్రామనాయకుల పాత్రను గురించి వివరించారు.

ఈ శిబిరంలో 82 మంది పురుషులు 19 మంది స్త్రీలు శిక్షణ పొందారు. వీరిలో 7 గురు పంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులున్నారు. మిగతావారిలో కొందరు ఉపాధ్యాయులు, మరికొందరు, రైతుసంఘాల ప్రతినిధులు.

వ్యవసాయం, పశుపోషణ, సాంఘికవిద్య వీటికి సంబంధించిన, ప్రదర్శనలు యేర్పాటు చేశారు. జిల్లా వ్యవసాయాధికారి, శ్రీ వి. హనుమంతరావు, పశువైద్యశాఖ అధికారులు వివరించారు. శ్రీ జి. వెంకటశాస్త్రి ఎరువుల వినియోగాన్ని తెలిపారు.

సమాజ అభ్యుదయం కార్యక్రమంలో స్త్రీలు నిర్వహించాల్సిన ధూమపాన నిషేధ సమితి విలియం ప్రసంగించారు.

గ్రామనాయకులకు యీ శిక్షణ ఇచ్చేందుకు శ్రీ వి. వెంకటేశ్వర్, పశుపోషణకు సంబంధించిన వివిధ వివరాలు తెలియజేశారు.

ప్రణాళిక, అభివృద్ధిశాఖ డిప్యూటీ కమీషనరు శ్రీ జి. సింహాద్రి, యీ శిబిరాన్ని సందర్శించి, సమితి సభ్యుల క్లబ్ కు ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా వైద్యాధ

గంటల పంచాంగం

శ్రీదుర్ముఖ సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి 1956 సం॥ జూన్ 19 మంగళవారం మం॥ ద్వాదశి తా॥ స్వాతి 11-47 వర్జ్యం 17-50 ల 19-34 వ.

శు॥ ద్వాదశి జూన్ 20 బుధవారం బు॥ ద్వాదశి 6-2 విశా 18.40 వర్జ్యం 18-8 ల 19-48 వ.

ఆంధ్రపత్రిక

ఒక లేయది మొదలిందిక
కలకలర యుద్రియము తన మనంబున కగు దా
వాదులను కవిసేయుటకని
కలయుటకు కలకలర్కువరమంబెల్లన్
(మహాభారతము)

శ్రీదుర్ముఖ సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి
మంగళవారం

మహారాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం

బొంబాయి నగర భవిష్యత్తుపై కేంద్రప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోవలసిన అవసరాన్ని కల్పించాలని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సర్వ సభ్య సమావేశం తీర్మానించింది. బొంబాయి నగర ప్రతిపత్తినిర్ణయాన్ని అయిదు సంవత్సరాలు వాయిదా వేయడం అన్యాయమని మహారాష్ట్ర నాయకులు ఆందోళన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మార్పించడానికి ఇంతవరకూ మహారాష్ట్ర నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమైనవి. బొంబాయి అయిదు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో వున్న తరువాత, ఆరో సంవత్సరంలో మహారాష్ట్ర నాయకులు ఎంత ప్రయత్నించినా ప్రయోజనం వుండకపోవచ్చును. క్రిందటి శుక్రవారం బళ్లారి ఉప ఎన్నిక ఫలితం ఈ పర్యవసానాన్నే సూచిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మారవలసిన అవసరం వుంది. ఇప్పుడు ఈ నిర్ణయం జరిగినట్లే, మున్ముందు ఈ నిర్ణయం మారుతుందని ఆశించడానికి తగిన ఆధారాలు లేవు. అయిదు సంవత్సరాల తరువాత, బొంబాయి పౌరుల అభిప్రాయాన్ని తిరిగి తెలుసుకొనడంతో నిమిత్తం లేకుండానే పట్టణం మహారాష్ట్రకు చెందుతుందని కేంద్రప్రభుత్వం స్పష్టం చేస్తే ఈ ప్రతిపాదనను మహారాష్ట్ర నాయకులు నిర్బంధంగా, నిస్సంకోచంగా అంగీకరింపవచ్చును.

1962 వ సంవత్సరం ఎన్నికల నాటికి బొంబాయి నగరం మహారాష్ట్రంలో చేరుతుందని పార్లమెంటు ఆమోదించే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ శాసనం స్పష్టం చేస్తే మహారాష్ట్రులు తృప్తి పడవచ్చును. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని యథాతథంగా అంగీకరిస్తే అయిదు సంవత్సరాల తరువాత మార్పు జరగడానికి అవకాశం తక్కువ అని మహారాష్ట్ర నాయకుల అభిప్రాయం. కనుక పార్లమెంటు ఆమోదించే శాసనంలో బొంబాయి నగరం ఎంతకాలం కేంద్రప్రభుత్వ పరిపాలనలో వుండాలో, ఆకాలం పూర్తి అయిన వెంటనే నగరం మహారాష్ట్రంలో చేరాలని స్పష్టంగా పేర్కొంటే, భవిష్యత్తునుగురించి మహారాష్ట్ర నాయకులకు అనుమానం వుండదు.

మహారాష్ట్ర కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానం కాంగ్రెసువాదులకు ఒక కార్యక్రమాన్ని నిర్ణయించింది. బొంబాయి నగరంతో కూడిన మహారాష్ట్ర రాష్ట్రసాధనకు ప్రజలను సంఘటితపరచి, ప్రజాస్వామిక మార్గంలో ఈ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని కాంగ్రెసు వాదులను ప్రదేశ కాంగ్రెసు సంఘం కోరుతున్నది. ఈ కార్యక్రమాన్ని అమలుచేయడానికి పదవులు ప్రతిబంధకములైతే ఆ పదవులను వదులుకోవాలని ప్రదేశ కాంగ్రెసు తీర్మానం హెచ్చరించింది. తీర్మానంలోని ఈ భాగాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించలేదు. తీర్మానంలోని ఈ భాగాన్ని తొలగించాలనే నవరణకు అనుకూలంగా 56 మందివోటు చేయగా 60 మంది ప్రతికూలంగా వోటు చేశారు. పదవులకు రాజీనామా లిచ్చి, శాసన సభల సభ్యత్వాలను వదులుకొని రాజకీయ ప్రతిష్టంభనమును కల్పించాలనే వాదానికి ఎంత తీవ్రమైన వ్యతిరేకత వున్నదో ప్రదేశ కాంగ్రెస్ సంఘము, కార్యవర్గము గుర్తించడం అవసరం. మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాజకీయ ప్రతిష్టంభనం కల్గించే విషయంలో అన్ని పరిస్థితులనూ విచారింపవలసి వుంటుంది. ఉద్యమాన్ని ప్రశాంతంగా సాగిద్దామని కాంగ్రెస్ నాయకులు ఎంతగా అనుకున్నా, ఉద్యమం ప్రారంభమైన ఉత్తరక్షణం నుంచి జరిగే సంఘటనలపై నాయకులకు ఎట్టి అజ్మాయిషీ వుండదు.

బొంబాయితో కూడిన మహారాష్ట్రాన్ని సంపాదించడానికి ప్రాణాలను అర్పించవలసిన పనిలేదు. మహోద్యమాన్ని కొనసాగింపవలసిన పనిలేదు. పార్లమెంటు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ శాసనం స్పష్టం చేస్తే మహారాష్ట్రులు తృప్తి పడవచ్చును. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని యథాతథంగా అంగీకరిస్తే అయిదు సంవత్సరాల తరువాత మార్పు జరగడానికి అవకాశం తక్కువ అని మహారాష్ట్ర నాయకుల అభిప్రాయం. కనుక పార్లమెంటు ఆమోదించే శాసనంలో బొంబాయి నగరం ఎంతకాలం కేంద్రప్రభుత్వ పరిపాలనలో వుండాలో, ఆకాలం పూర్తి అయిన వెంటనే నగరం మహారాష్ట్రంలో చేరాలని స్పష్టంగా పేర్కొంటే, భవిష్యత్తునుగురించి మహారాష్ట్ర నాయకులకు అనుమానం వుండదు.

నహజమే. ఆ భయాన్ని తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం గాని, ప్రధాన మంత్రి గాని ఏమీ చేయలేదు. "అయిదు సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో వుంటుందనీ, అటుతరువాత బొంబాయి నగరం మహారాష్ట్రంలో చేరిపోతుందని" రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ శాసనం స్పష్టం చేస్తే ఈ క్లిష్టసమస్య అందరికీ గౌరవంగా తృప్తికరంగా పరిష్కారం అవుతుంది.

పారిశ్రామిక సంస్థానాలు

పనివారి ఇళ్లలో చిన్న కర్మాగారాలు

న్యూ ఢిల్లీ, జూన్ 18: ఐదు కోట్ల రూపాయల ఖర్చుతో దేశంలో పారిశ్రామిక సంస్థానాలను స్థాపించడానికి అప్పుడే పని ప్రారంభమైందని వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ఈ సంస్థానాలలో పెయ్యి చెయ్యి చిన్న పరిశ్రమలు వుంటాయి. అంతేగాక గృహ పరిశ్రమలు కూడా వుంటాయి. లఘుపరిశ్రమల అభివృద్ధికి గాను ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని వివరిస్తూ ఆయన యీ సంగతులను విల్లడి చేశారు.

"ఇంతేగాక చిన్న పరిశ్రమలను పటిష్టపరిచేందుకుగాను 80 పథకాలను జరపడానికి కూడా ఆలోచిస్తున్నాము. వీటికి సాంకేతిక సహాయం కూడా లభిస్తుంది. వీటికి యంత్రాలను కొనడానికి అదుపు పద్ధతిని సమర్పించడానికి రెండో ప్రణాళికలో 3 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ సంవత్సరం ఇందుకు గాను 50 లక్షల రూపాయలు ఖర్చు పెడతాము. అంతేగాక ఈ పరిశ్రమలకు తక్కువవడ్డీతో అప్పులు ఇవ్వడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. చేతితో పరిశ్రమకు ఇట్లాంటి అప్పులకు మూడికి 2 రూపాయల వడ్డీచొప్పున సహకార బ్యాంకుల ద్వారా ఇవ్వడానికి రిజర్వుబ్యాంకు అంగీకరించింది. పైగా ఈ పరిశ్రమలతో సమ్మంధమైన ప్రభుత్వం కొంత భరిస్తుంది" అని చెప్పారు.

రష్యాకు భారతీయ పత్రికా రచయితల రాక

లండన్, జూన్ 17: పోలియట్ పత్రికారచయితల ఆహ్వానాన్ని పురస్కరించుకొని 18 మంది భారత, లాటిన్ అమెరికా పత్రికారచయితలు ఇవ్వాళ మాస్కో చేరారని టాస్ వార్తాసంస్థ ప్రకటిస్తోంది.

హేలీ సింకిలో జరిగిన అతిర్జాతీయ పత్రికారచయితల సమావేశానికి హాజరైన వీరిలో సంపాదకులు, విలేఖరులు, ఆకాశవాణి వ్యాఖ్యాతలు ఉన్నారు.

రష్యాలో ఈ పత్రికారచయితలు పర్యటించేప్పుడు ప్రజల జీవిత విధానాన్ని, పత్రికలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తారు.

పోలియట్ పత్రికా రచయితల సంఘం వీరికి మాస్కో లెనిన్‌గ్రాడ్ నేవనులో స్వాగతమిచ్చారు.

మార్షల్ టిటో

పారిస్, జూన్ 18: యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో రష్యాజేమంతా పర్యటించి తిరిగి మాస్కో చేరుకున్నారని మాస్కో రేడియో ప్రకటిస్తోంది.

మాస్కోలో ఆయన పోలియట్ నాయకులతో తుది సమాలోచనలను జరుపుతారు.

మార్షల్ టిటో వెంట ఆయన భార్య, పోలియట్ ఉపప్రధాని శ్రీ అలాక్రాస్సా మిలోయాన్ ఉన్నారు.

మధ్యప్రదేశ్‌లో నిర్మాణాలకు రు 1¼ కోట్లు

భోపాల్, జూన్ 17: కొత్త మధ్యప్రదేశ్‌కు రాజధాని కాబోతున్న భోపాల్ నగరంలో ఉద్యోగుల వసతికి నుమారు రు 1 కోటి 25 లక్షలు ఖర్చు పెట్టాలని ప్రస్తుత మధ్య ప్రదేశ్, వింధ్యప్రదేశ్, మధ్య భారత్, భోపాల్ ముఖ్య మంత్రులు కలుసుకుని ఇవాళ సమావేశమై నిశ్చయించారు. మొత్తం 1500 నుంచి మూడో తరగతి ఉద్యోగాలకు 500 మంది కాలుగోతరగతి ఉద్యోగులకు వసతి ఏర్పాటు చేస్తారట. ఇందుకు అవసరమైన ధనాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని భావిస్తున్నారు.

రాష్ట్రపునర్విభజనం లో ఇతర కార్యాలయాలనుకూడా ముఖ్యమంత్రులు చర్చించారు.

సమావేశంలో మహాకోశల్, మధ్య భారత్, వింధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుకూడా పాల్గొన్నారు.

తిరిగి వీరందరూ తమ తమ ప్రాంతాలలో సమావేశ మౌతున్నారు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం తీరుతెన్నులు

ఒకరి నొకరు అర్థం చేసుకొని, సాధ్యమైన సహకార సాధన

[శ్రీ పాట్రిక్ గోర్డన్ వాకర్]
[బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు]

కామన్వెల్తు ప్రధానమంత్రుల సమావేశాలు ఎట్లా పనిచేస్తాయో ఖచ్చితంగా వివరించి చెప్పటం అంతసులభమైన విషయంకాదు. అని ఇమిగోస్టీ పూర్వకమైనవి, అంతరంగికమైనవి కూడా. ఈ సమావేశాలలో ఏ ధోరణిలో చర్చలు నడచినాయో, ఎవరు ఎటువంటి అభిప్రాయాలను వెల్లడించారో, బహిరంగం చేయకూడదని పీరందరిమధ్య మాటవాడీ ఏకీభావం ఉన్నది. లేకపోయినట్లయితే స్వేచ్ఛగా, హృదయపూర్వకంగా మనసువిప్పి అభిప్రాయాలు వెల్లడించుకోవటానికి వీలుపడదు.

ప్రతిసారీ ఇటువంటి సమావేశాల చివరన వెలువడుతుంటే ప్రకటనలు ఎందుకని సవివరంగా ఉండవో, ఈ విషయం నిరూపించుతుంది. ఇంతేగాక సమావేశపు చర్చనీయాంశావళికూడ అంతా ప్రత్యేక విషయమేమీ కాదు. ఆ సమయంలో ఏ సమస్య అవసరంగా ముఖ్యంగా కనిపించితే దానిమీద చర్చలు జరుగుతూంటాయి. ఈ సమావేశాలలో ముఖ్యమైనది, ప్రత్యేకమైనది ఏమిటంటే, వాటి కార్యక్రమాలూ జరిగే పద్ధతి.

కామన్వెల్తు ప్రధానుల సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ఏ ప్రధాన మంత్రి అయినా పరిపాలించవచ్చును. అవసరంలో ఇది బ్రిటిష్ ప్రధానమంత్రికే వదిలివేశారు. అయితే ఏ ఇతర ప్రధానమంత్రి అయినా పరోక్షంగా బ్రిటిష్ ప్రధానమంత్రిని సంప్రదించటం ద్వారాగాని లేక స్వయంగా ఇతర ప్రధాన మంత్రుల అభిప్రాయం తెలిసికోవటం ద్వారాగాని, సమావేశం ఏర్పాటుకు చొరవ తీసుకొంటే అందులో విపరీతంగానీ అసాధారణంగానీ ఏమీలేదు.

సమావేశ స్థలం

ఇదేవిధంగా లండన్‌లోనే సమావేశం జరగాలనే నియమంకూడా లేదు. ఏ ఇతర కామన్వెల్తు ముఖ్యపట్నంలో నైనాసరే సమావేశం కావచ్చును. వాస్తవానికి ముఖ్యమైన కామన్వెల్తు మహాసభలు కొన్ని లండన్ బయట జరిగినాయి. 1932 లో 'కామన్వెల్తు వ్యాపార పదుపాయాలను' ప్రవేశపెట్టిన ప్రసిద్ధ ఆర్థిక మహాసభ అట్టావాలో జరిగింది. ఇదేవిధంగా చరిత్రాత్మకమైన సమావేశం 1950 జనవరిలో సింహళంలో జరిగింది. ఇది కామన్వెల్తు విదేశాంగ మంత్రుల సభి. ఈ సమావేశంలోనే కొలంబో ప్రణాళికను ప్రారంభించారు.

అయితే లండన్‌లో కామన్వెల్తు ప్రధానుల సమావేశం జరగాలనటానికి, అందుకు అందరూ ఆమోదించటానికీ, బలమైన కారణాలు ఉన్నవి. ప్రపంచ విషయ మార్గాలకు లండను కేంద్రంగా ఉన్నది. ఇటువంటి సమావేశాలకు సిబ్బంది అనుభవనీయులైన సిబ్బంది చాలా అవసరం. ఆ సౌకర్యం లండనులో బాగా ఉన్నది.

మరొక కారణ మేమిటంటే, బయటి నుంచివచ్చే కామన్వెల్తు ప్రధాన మంత్రులు తమ మామూలు దైనందిన ప్రభుత్వ కార్యకలాపాల భారాన్నుంచి కొంచెం విశ్రాంతి తీసికోవటానికి, ఇంగ్లండు అనువైన స్థలంగా ఉంటున్నది. ఇంగ్లండు వచ్చినప్పుడే తాము నిజంగా కొంత విశ్రాంతి తీసికోవటానికి వీలవుతున్నదని చాలమంది ప్రధాన మంత్రులు వాతో అన్నారు.

పోతే, ఈ సమావేశాలకు తేదీని నిర్ణయించటమన్నది పైకి కనిపిస్తున్నన్ని మార్గాలుగా కాకుండా ఎంతో క్లిష్టమైనటువంటిదని, లోగడ నేను కామన్వెల్తు సంబంధకార్యాల మంత్రిగా ఉన్నప్పటి నుంచీకూడా వారకు తెలుసును. ప్రపంచ మంతటా అక్కడక్కడ విడిపిడిగా ఉంటూ, అనేక రకాల కిరోష్ట పరిస్థితులను కలిగివున్న ఈ కామన్వెల్తు దేశాల ప్రధాను లందరికీ అనుకూలమైన తేదీని నిర్ణయించటం మహాగడ్డు విషయం.

సంవత్సరంలో ప్రతి నెలకూడ ఏదో ఒక కామన్వెల్తు దేశం పార్లమెంటు కార్యకలాపాలలోనో, మరే ఇతర గుర్తర కార్యభారాలలోనో నిమగ్నమయ్యే వుంటుంది. ఒక దేశంలో పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా మరొక దేశంలో పార్లమెంటు సెలవులో ఉండటం కద్దు. ఉదాహరణకు ఇంగ్లండులో పార్లమెంటు సెలవు కాలం ఆగస్టులోకాగా, ఆస్ట్రేలియా న్యూజిలాండులకు డిసెంబరులో సెలవు. అందుచేత ఆచరణలో ఇటువంటి సమావేశాలకు రెండే రెండు తేదీలు అనుకూలమై నటువంటివిగా ఉంటున్నాయి—జనవరిలోగాని, జూన్‌లోగాని.

సమావేశపు తేదీ అంగీకారం అయ్యేటంత వరకూ చర్చనీయాంశావళి విషయం అసలు పరిశీలనకే రాదు. ఇది సమదిండవలసిన అంశం. ఏదో పెద్ద సమస్య ఉత్పన్నమయిందని చెప్పి, ఈ ప్రధాన మంత్రులు సమావేశం కోరరు. కానీ కనీసం రెండు సంవత్సరాల కొకపారి అయినా అందరూ ఒకచోట కూడి, ఉన్న విషయాలను ముఖాముఖిగా మాట్లాడుకోవలసిందిగా కొన్ని కొన్ని సందర్భాలలో ప్రధాన మంత్రులు పర్యటనకోసం బయటికి వెళ్లినప్పుడు వారు అభిప్రాయ పడుతుండటం వల్లనే సమావేశమవుతున్నారు. తమ మధ్య ప్రత్యేకంగా పన్నిహితమైన దగ్గరి సంబంధాలను కొనసాగించటం అవసరమని వారి భావం.

చర్చనీయాంశాల ఎన్నిక

కామన్వెల్తు ప్రధానులు చర్చించే విషయాలకు చర్చనీయాంశావళి అనేది ఏదో లాంఛనమైన మాటేగాని, వాటిని పూర్తిగా పరిశీలించలేదు. అసలు జరిగే దేమిటంటే, సమావేశానికి సుమారు ఒక నెల ముందుగా, స్థూలంగా ఏవి విషయాలమీద చర్చలు జరుగుతాయో బ్రిటన్ సూచనలను పంపుతుంది. ఇతర కామన్వెల్తు దేశాలుకూడ వీటికి తోడు మరికొన్ని సూచనలు చేయవచ్చును. ఇంతే వ్యవధి ఉండటంవల్ల ఆయావిషయాలను ప్రతి ప్రభుత్వమూ తొందరగా పరిశీలించి తన వాదాన్ని తయారుచేసుకోవచ్చును.

ఈ సమావేశంలో మామూలుగా ఏ ప్రధానమంత్రి అయినా పరోక్షంగా వచ్చిన ఏ సమస్యనయినా చర్చకు తీసికొనగలవచ్చును. అయితే ఇదేవిధంగా ఏదైనా సమస్యమీద చర్చ జరగటానికి మరొక ప్రధానమంత్రి తీవ్రమైనఅభ్యంతరాన్ని వెలిబుచ్చితే, దానిమీద చర్చ జరుగదు. పర్యవసానంగా స్వతంత్ర ప్రతిపత్తిగల దేశాల ప్రతినిధులు సమావేశంలో ఇటువంటిది తప్పనిసరి. ఒక సర్వతంత్ర స్వతంత్రతిక్కళాన్ని, దాని కిష్టం లేకుండా చర్చించేట్లు ఎవ్వరూ చెయ్యలేరు.

కొన్ని కొన్ని సందర్భాలలో, కామన్వెల్తు నియమావళికి సంబంధించిన ఏదైనా సమస్యను చర్చించటానికి ప్రధానమంత్రులు అంగీకరించవచ్చును. 1949 ఏప్రిల్ లో జరిగినట్లుగా, పూర్తిగా ఇటువంటి దానికోసం ప్రత్యేక సమావేశాన్ని కూడా జరపవచ్చును. ఆ సందర్భంలో ఏర్పరిగిం భేమిటంటే, భారతదేశం సర్వస్వతంత్ర రాజ్యం అయిన తర్వాత కూడా కామన్వెల్తు సభ్యురాలుగా కొనసాగే విషయం ఒక్కటి మాత్రమే అప్పుడు చర్చించారు. అయితే మామూలు రాజకీయ, ఆర్థిక సమస్యలకు సంబంధించిన చర్చలలో కామన్వెల్తు నియమావళికి సంబంధించిన సమస్యలను చేర్చటమన్నది సర్వసాధారణంగా జరుగుతూన్నది.

ఉదాహరణకు, 1952 డిశంబరులో ఆర్థిక విషయాలను చర్చించటానికి ప్రధానమంత్రులు సమావేశమైనప్పుడు, వారు ఆ అవకాశాన్ని పురస్కరించుకొని రాణీ విడుదలామాల మార్పుల మీద ఒక ప్రకటన గావించారు. దీని ఫలితంగా ఇంగ్లండు రాణీ మరిగానే కెనడా రాణి, ఆస్ట్రేలియా రాణీ అయ్యారు. అప్పుడే ప్రతికామన్వెలు దేశమూ రాణీ కామన్వెల్తు అధిపత్రిగా గుర్తించటానికి అంగీకరించింది. ఇదేవిధంగా ప్రధాన మంత్రులు క్రిందటి పారి 1955 ఫిబ్రవరిలో సమావేశమైనప్పుడు, పాకిస్తాన్ కామన్వెల్తులో సర్వ స్వతంత్రరాజ్యంగా ఉండే ఉద్దేశ్యాన్ని ఆమోదిస్తూ ఒక ప్రకటన చేశారు.

అంగీకారం తుదిరూప చర్చనీయాంశావళి ఏ విధంగా ఉన్నప్పటికీ, సమావేశం జరిగే పద్ధతి మామూలుగానే ఉంటుంది. బ్రిటిషు ప్రధానమంత్రి అధికార నివాస గృహంలో సమావేశమవుతారు. ఏ దేశంలో ఈ సమావేశం జరుగుతుందో ఆ దేశపు ప్రధానమంత్రే ఎప్పుడూ అధ్యక్షుస్థానం అలంకరించాలనే సూత్రం మీద పర్ అంతోనీ ఈడెన్ లండన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

హాజరులో సలహాదార్లు

కొద్దిసంవత్సరాల కిందటవరకు మిగిలిన ప్రధాన మంత్రులు, ఒక వరుస క్రమంలో అంటే మొదటి కామన్వెల్తు దేశమైన కెనడా, చివరకు సింహళం, అట్లా కూర్చుంటూంజేవారు. అయితే కెనడా మూడవమీద ఈ ఏర్పాటు రద్దు అయింది. ఇప్పుడు ప్రధాన మంత్రులు ప్రత్యేకమైన క్రమం అంటూ యేమీ లేకుండా, బల్లచుట్టూ కూర్చుంటున్నారు.

ఈ ప్రధాన మంత్రులకు ఒక రిడ్డరు సలహాదార్లు వోజరులో ఉండటం సర్వసాధారణం. వీరు ప్రధాన మంత్రుల వెనుక కూర్చుంటారు. బ్రిటిష్‌పక్షంగా కామన్వెల్తు సంబంధకార్యాలమంత్రి మామూలుగా ఈ సమావేశాలకు హాజరవుతారు. చర్చించే అంశాన్నిబట్టి విదేశాంగమంత్రి, ఖజానామంత్రి లేదా తత్సమాన మంత్రులు కూడా హాజరవుతూంటారు. ఏదైనా ప్రత్యేక సమావేశానికి వోజరు కావలసిందిగా కొన్ని కొన్ని సందర్భాలలో ప్రధాన మంత్రులు పర్యవసానానికి తత్సమాన అధికారులను గాని ఆహ్వానించవచ్చును. కొన్ని కొన్ని సమయాలలో సలహాదారులుగానీ, ఇతర మంత్రులుగానీ ఎవరూ లేకుండా తామే సమావేశాన్ని జరపాలని వారు నిర్ణయించుకోవచ్చును.

ఈ సమావేశాలు జరుగుతున్న కాలంలో, సైనికేతర అధికార్లకు 'కార్యాలయం' ఒకటి హోజరులో ఉంటుంది. ఇందులో ముఖ్యంగా బ్రిటిష్ మంత్రివర్గ కార్యదర్శి, ఇతర కామన్వెల్తు దేశాలనుంచి ఇటువంటి అనుభవం ఉన్న ఒకరిద్దరు ఉంటారు. ప్రతిరోజు సమావేశం తర్వాత, ఆనాటి సమావేశ కార్యకలాపాల నివేదిక ప్రధానమంత్రులందరికీ పంపుతారు. మామూలు మంత్రివర్గ సమావేశ కార్యకలాపాల నివేదికల మాదిరిగానే ఈ నివేదికలుకూడ తయారుచేస్తారు. అంటే ఏదైనా అంశాలమీద చివరి నిర్ణయాలు జరిగితే అది, ఆ నిర్ణయాలకు దారితీసిన చర్చలు సంగ్రహంగా ఆ నివేదికలలో ఇస్తారు.

వాస్తవానికి ప్రధాన మంత్రుల సమావేశం అన్నది, కామన్వెల్తు దేశ మంత్రి వర్గాలన్నిటి ముఖ్య ప్రత్యేకంగానో వ్యక్తిగతంగానో నిరంతరం జరుగుతూన్న పరస్పరాభిప్రాయాలను నివేదించుకోవటాన్ని కొనసాగించటం తప్ప మరేమీ కాదు. ప్రధానమంత్రులు తరచుగా ఎదైనా సమస్యను తమ ప్రభుత్వాలకు నివేదించాలనుకుంటే తంతివార్తా ద్వారా తెలుపుకోవచ్చు.

మైత్రీపూర్వక చర్చలు

ఈ కాలం చరిత్రను బ్రాపే సమయం వచ్చినప్పుడు ప్రపంచంలో మనం ఏర్పరచుకొన్న అంతర్జాతీయ సహకారం పెలకొనాలని వాంఛిస్తున్నామో అటువంటి దానికి కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశాలు మార్గదర్శిగా ఉన్నట్లుగా పరిగణింపవచ్చును. వివిధ దేశాలు అన్నిసమస్యలమీద, చిక్కు విషయాలమీద పరస్పరమైన ధోరణిలో మైత్రిలో చర్చించుకోగలవని చూపించటం, తద్వారా అవి అతి సన్నిహితమైన విచ్ఛిన్నమైన సహకారాన్ని సాధించగలవని చూపించటం, ఇది అంతా మన తరంలో నిజమైన శాంతికి, ఒకరి నొకరు పరిగా అర్థం చేసుకోవటానికి అతి ముఖ్యమైన విషయం కావచ్చును.

ఏదైనప్పటికీ, కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం ఇప్పుడు ఇక్కడ కామన్వెల్తులోని సభ్యదేశాలకు ఎంతో విలువైనదిగా ఉంటున్నది. ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగవ వంతుకు ప్రాతినిధ్యం వహిస్తూ, నిరంతర బాధ్యతలలో నిమగ్నమై యుంటున్న కొద్దిమంది మంత్రులు, తాము ఒక చోట సమావేశం కావటంవల్ల ప్రయోజనమున్నదని భావించుతూ వేలకొలదులుసమాలలనుంచి రావటమే, దీనికి రుజువు.

భూ సంస్కరణలు

కార్యదర్శులతో ముఖ్య మంత్రి చర్చ

కర్నూలు, జూన్ 18: రాష్ట్రంలో భూసంస్కరణలను గురించి, ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి రెవిన్యూ కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ బి. పి. పోచ్, సారాయణమూర్తిగారలతో సంప్రదింపులు జరిపారు.

లండన్‌లో లిబియా ప్రధాని

లండన్, జూన్ 18: లిబియా ప్రధాని శ్రీ ముస్తఫా బెన్‌హాలీం ఇవాళ జినీవానుంచి వచ్చారు. ఆయన ఒక వారంపాటు ఇక్కడ ఉంటారు.

శ్రీ ముస్తఫా, ప్రధాని శ్రీ ఆంతోనీ ఈడెన్‌తోనూ, విదేశాంగ మంత్రి శ్రీ సిల్విన్ లాయడ్‌తోనూ 1958 సంవత్సరంలో బ్రిటన్-లిబియాల మధ్య జరిగిన ఒడంబడికపై మాట్లాడుతారని తెలుస్తోంది.

ఈ ఒడంబడిక సమీక్షించి బ్రిటిషు ప్రభుత్వం తన సైన్యాలను లిబియాలో ఉంచినందుకు ప్రతిసంవత్సరం లిబియా ప్రభుత్వానికి 87½ లక్షల పౌండులు ఇవ్వాలి. ప్రధాని ముస్తఫా ఈ విషయమై బ్రిటిషు ప్రభుత్వంతో సమాలోచనలు జరుపవచ్చునని తెలుస్తోంది.

శ్రీ ముస్తఫాకు ఎలిజబెత్ రాణి తేనీటివిందు ఇస్తుంది.

హైదరాబాదు రాష్ట్రంలో వర్షాలు

పూనా, జూన్ 18: హైదరాబాదు దక్షిణప్రాంతాల్లో బాగా వర్షంపడింది.

హైదరాబాదు దక్షిణభాగం, ఆంధ్రలో రేపు పొయంత్రంలోపల వర్షం పడుతుంది.

కళింగపట్నం	—	86	76
గన్నవరం	—	101	83
కాకినాడ	—	90	80
మచిలీపట్నం	—	99	84
నెల్లూరు	—	100	83
నిడదవోలు	—	97	81
ఒంగోలు	—	99	85
రేంటచింతల	—	98	83
విశాఖపట్నం	—	89	—
అనంతపురం	—	91	75
మసులిపట్నం	—	86	72
కడప	—	95	80
కర్నూలు	—	94	75
మదనాపు	—	97	75
బెంగుళూరు	—	81	66
బళారి	—	88	76
హైదరాబాదు	—	92	74
న్యూఢిల్లీ	—	106	85

పందార్థాలలో ప్రధాన మంత్రులు పర్యవేక్షణ వినిగాని తిదితర అధికార్లను గాని ఆహ్వానించవచ్చును. కొన్ని కొన్ని సమయాలలో సలహాదారులుగానీ, ఇతర మంత్రులుగానీ ఎవరూ లేకుండా తామే సమావేశాన్ని జరపాలని వారు నిర్ణయించుకోవచ్చును.

ఈ సమావేశాలు జరుగుతున్న కాలంలో, సైనికేతర అధికార్లతో 'కార్యాలయం' ఒకటి హోజరులో ఉంటుంది. ఇందులో ముఖ్యంగా బ్రిటిష్ మంత్రివర్గ కార్యదర్శి, ఇతర కామన్వెల్తు దేశాలనుంచి ఇటువంటి అనుభవం ఉన్న ఒకరిద్దరు ఉంటారు. ప్రతిరోజు సమావేశం తర్వాత, ఆనాటి సమావేశ కార్యకలాపాల నివేదిక ప్రధానమంత్రులందరికీ పంపుతారు. మామూలు మంత్రివర్గ సమావేశ కార్యకలాపాల నివేదికల మాదిరిగానే ఈ నివేదికలుకూడ తయారుచేస్తారు. అంటే ఏదైనా అంశాలమీద చివరి నిర్ణయాలు జరిగితే అది, ఆ నిర్ణయాలకు దారితీసిన చర్చలు సంగ్రహంగా ఆ నివేదికలలో ఇస్తారు.

వాస్తవానికి ప్రధాన మంత్రుల సమావేశం అన్నది, కామన్వెల్తు దేశ మంత్రి వర్గాలన్నిటి ముఖ్య ప్రత్యేకంగానో వ్యక్తిగతంగానో నిరంతరం జరుగుతూన్న పరస్పరాభిప్రాయాలను నివేదించుకోవటాన్ని కొనసాగించటం తప్ప మరేమీ కాదు. ప్రధానమంత్రులు తరచుగా ఎదైనా సమస్యను తమ ప్రభుత్వాలకు నివేదించాలనుకుంటే తంతివార్తా ద్వారా తెలుపుకోవచ్చు.

మైత్రీపూర్వక చర్చలు

ఈ కాలం చరిత్రను బ్రాపే సమయం వచ్చినప్పుడు ప్రపంచంలో మనం ఏర్పరచుకొన్న అంతర్జాతీయ సహకారం పెలకొనాలని వాంఛిస్తున్నామో అటువంటి దానికి కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశాలు మార్గదర్శిగా ఉన్నట్లుగా పరిగణింపవచ్చును. వివిధ దేశాలు అన్ని సమస్యలమీద, చిక్కు విషయాలమీద పరస్పరమైన ధోరణిలో మైత్రిలో చర్చించుకోగలవని చూపించటం, తద్వారా అవి అతి సన్నిహితమైన విచ్ఛిన్నమైన సహకారాన్ని సాధించగలవని చూపించటం, ఇది అంతా మన తరంలో నిజమైన శాంతికి, ఒకరి నొకరు పరిగా అర్థం చేసుకోవటానికి అతి ముఖ్యమైన విషయం కావచ్చును.

ఏదైనప్పటికీ, కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం ఇప్పుడు ఇక్కడ కామన్వెల్తులోని సభ్యదేశాలకు ఎంతో విలువైనదిగా ఉంటున్నది. ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగవ వంతుకు ప్రాతినిధ్యం వహిస్తూ, నిరంతర బాధ్యతలలో నిమగ్నమై యుంటున్న కొద్దిమంది మంత్రులు, తాము ఒక చోట సమావేశం కావటంవల్ల ప్రయోజనమున్నదని భావించుతూ వేలకొలదులుసమాలలనుంచి రావటమే, దీనికి రుజువు.

సంపాదకునకు లేఖలు

తునిలో నీతమ్మపేట ప్రజల యిబ్బందులు

ఆర్యా, తుని నీతమ్మపేట ప్రజలు పంచాయతీ పన్నులేగాక, వేలపన్ను కూడ ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. ఈ పన్నులు పూర్వము జమీందారుకు చెల్లించివాటికంటె ఇప్పుడు 4 లేక 5 రెట్లు అధికముగా ఉన్నవి. ఇంత పన్ను చెల్లిస్తున్

ఎగుమతికి అనువుగా వస్త్రోత్పత్తి వృద్ధి

అదనంగా 35 కోట్ల గజాలు: వివిధ రంగాలకు కేటాయింపు

న్యూఢిల్లీ, జూన్ 18: బట్టలమిల్లుల ఉత్పత్తి లక్ష్యాను పూర్వంకన్నా పెంచి ఎగుమతులకుగాను అదనంగా 500 లక్షల గజాల వస్త్రాన్ని తయారుచేయించడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు నేడు వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తెలియజేశారు.

ఈ అదనపు వస్త్రాన్ని తయారు చేయడానికి మిల్లులో కొత్తమగ్గాలను ఏర్పాటుచేయడం ద్వారా కొలగొల్పుతారు. 14600 కొత్త మగ్గాలను పెటుతారు.

దేశంలో తలకు 18½ గజాల వస్త్రం వస్త్రాన్ని లెక్కకడితే పాలకు 17000 మిలియన్ గజాలవుతాయి. ఇదిగాక ఎగుమతులకు 10000 లక్షల గజాల వస్త్రం కావలసివుంది. ఇందులో 3000 లక్షల గజాలకుడ్డను చేతివారీ పద్ధతిలో తయారుచేయిస్తారు. ఇది మిల్లుసూలు తయారవుతుంది. మరో 3000 లక్షల గజాలు అంబర్ చర్కాలతో తయారు అవుతాయి. మరమగ్గాలద్వారా 2000 లక్షల గజాల వస్త్రం తయారవుతుంది. ఈ లోటుయింపులు కాగా మిగిలింది 10000 లక్షల గజాలు ముందుముందు పరిస్థితులను పురస్కరించుకొని తయారు పరిశ్రమలకు కేటాయిస్తారు.

పంపకాలు ప్రభుత్వం అంబర్ చర్కాలతో తయారు అయిన వస్త్రాన్ని ఎగుమతులకు పనిలో పెడుతుంది. ఈ చర్కాలవల్ల ఉపాధి లభించే లక్ష్యం ఎక్కువగా ఉన్నదనుకున్నాము. ఈ లక్ష్యాన్ని సాధించడమన్నది, పొదుపు పద్ధతిలో అంబర్ చర్కాలు ఈ లక్ష్యాన్ని సాధించకపోతే, దేశంలో వస్త్రాన్ని ఎగుమతి చేయడం దెబ్బతింటుంది.

ఇప్పుడు విదేశాలకు ఎగుమతులకు 10000 లక్షల గజాలు అని నిర్ణయించాము. ఇక పెద్దమొత్తంగా ఏమీ వస్త్రాన్ని ఎగుమతి చేయడానికి ఇప్పుడున్న పరిస్థితులు అనుకూలంగా లేవు. ఎగుమతి చేయడం ఎగుమతి చేయడానికి పరిస్థితులు ఏర్పడినట్లయితే, ఇప్పుడు ఎగుమతి చేస్తున్నదానికి అదనంగా ఎగుమతి చేయాలి.

అదనంగా ఉత్పత్తి కావలసివున్న 170 కోట్ల గజాల వస్త్రంలోను మిల్లుల ద్వారా 80 కోట్ల గజాల వస్త్రం తయారయ్యేటట్లు చూస్తారు. మిగిలిన 140 కోట్ల వస్త్రం తయారు కావాలంటే 21 లక్షల కిడుగుల అవసరం వస్తుంది. ఇందులో 19 లక్షల కిడుగులకు లైసెన్సులు ఇచ్చివున్నాము. వీటిలో కొన్ని పనిచేయకుండా పోయి వుంటాయి. అందువలన మొత్తం 21 లక్షల కిడుగులను కేటాయించుకునేందుకు వీలుగా లైసెన్సులు జారీ అవుతాయి. ఇందులో గూడా ఆయా ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను గూడా దృష్టిలో వుంచుకునే ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అంతేగాక చేతిపరిశ్రమలు తయారుచేయగల వస్త్రాన్ని గూడా దృష్టిలో వుంచుకుంటుంది.

1956-57, 57-58 లలో దేశంలో సుమారు 8000 మరమగ్గాలను కొత్తగా ఏర్పాటుచేయడం గూడా ప్రభుత్వం చూస్తుంది. వీటిని చేనేత సహకార సంఘాలకు కేటాయిస్తారు. అంగుళాలవ చేనేత పరిశ్రమకులకు లేకగా పనిసాగించే అవకాశం లభిస్తుంది. ఇంగుకు ప్రభుత్వం ధన సహాయం గూడా చేస్తుంది.

పోటీ తప్పదు

ఇక ఎగుమతులలో జపాన్ యాయాయాలను, ఆఫ్రికాలోను పనిచేసే జపాన్ పోటీ తప్పదు. అయినా అనుమతి ప్రకారం 1000 కోట్ల గజాలను ఉత్పత్తి చెయ్యాలన్న లక్ష్యం ఉంది.

పంచాయతీ ఎన్నికలు

తెనాలి తాలూకా

తెనాలి తాలూకా ఆనంతవరం గ్రామపంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు: శ్రీయుతులు సి. నరసింహప్ప, కె. శ్రీరంతప్ప, ఆర్. చిన్నప్పయ్య, ఎ. నాగేంద్రరావు, సి. చిన్నబాగప్ప, ఆర్. అప్పన్న, ఆర్. రామకృష్ణారెడ్డి, వై. తిమ్మయ్య గారలు.

కోర్లాంపంచాయతీ

పోంపేట తాలూకా కోర్లాం గ్రామపంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు: శ్రీయుతులు రత్నాల కామరాజు, బంగారు నీలయ్య, పెద్దింటి చంద్రయ్య, అల్లాడ్ల రామమూర్తి, నీలంగి కొలయ్య, పెద్దింటి గోపాలకృష్ణరావు. ఇం. చంద్రయ్య తాడూడి యాదయ్య గారలు.

రాఘవపురం పంచాయతీ

చింతలపూడి తాలూకా రాఘవపురం గ్రామపంచాయతీకి మహిళా ప్రతినిధిగా శ్రీమతి అంబటి వీరమ్మ ఎన్నికయింది. పమూ పాలకి తాలూకా డెప్యూటీ పంచాయతీఉద్యోగి శ్రీ సుందరరావు అధ్యక్షుడు నిర్వహించారు.

కోరుకొల్లు

కోరుకొల్లు, జూన్ 16: ఈ గ్రామపంచాయతీకి శ్రీ గుడివాడి సూర్యనారాయణను, అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

పరిపాలనాధికారి, శ్రీ సభ్యురాలుగా శ్రీమతి తిలారి పేరు స్వామిని ఎన్నుకొన్నారు.

ముక్తిపలి పంచాయితీ అధ్యక్షుని అరెస్టు

పెదపల్లి, జూన్ 16: పెదపల్లి తాలూకా ముక్తిపలి అగ్రహారం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ తుమ్మల వెంకటేశ్వర్లు రెడ్డిని నిన్న రాత్రి పెదపల్లి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. జగన్నాయకుడు అరెస్టు చేశారు.

ఇతనిపై వచ్చిన ఆరోపణలను బట్టి ప్రభుత్వం పదవినుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. రికార్డులు నష్టగించుటకు పరాకారించి నందున తిరిగి మేజిస్ట్రేటు కోర్టులో విచారణకు పెట్టారు. అప్పటినుండి వెంకటేశ్వర్లు రెడ్డికనిపించడంలేదట. ఈ అరెస్టు నిన్నరాత్రి తాడితోటలో జరిగినట్లు తెలిసింది.

కృష్ణాజిల్లాలో బదిలీలపై ప్రభుత్వోద్యోగుల ఆశ్చర్యం

వెంటనే సమాచారం పంపవలసిందిగా ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కర్నూలు, జూన్ 18: కృష్ణాజిల్లాలో 300 మంది బోర్డు ఉపాధ్యాయులను దూరప్రాంతాలకు బదిలీ చేయడం విషయమై ఆంధ్రపత్రిక ప్రచురించిన వార్తచూచి ప్రభుత్వ వర్గాలు ఆశ్చర్యం వెల్లడించారు. వెంటనే సమాచారం తెలుపవలసిందిగా జిల్లా అధికారులను కోరుతున్నామని ప్రభుత్వఉద్యోగి ఒకరు మా ప్రతినిధితో చెప్పారు.

ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వీకరిస్తున్న నెల్లూరు జిల్లాలో మట్టుకు ఈ యేడాదికి, ఉపాధ్యాయులను గ్రామాలనుంచి కూడా కదపరాదని ఉద్యోగాలనుంచి తగ్గించరాదని, ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. మిగతా జిల్లాలలో ఆయా తాలూకాల పరిధినిదాటి బదిలీ చేయరాదనే ఉత్తర్వు, యింకా జారీ అవుతున్నదని, యిప్పటికింకా విడుదల కాలేదని తెలుస్తున్నది.

హైదరాబాదు విద్యా సంస్థల్లో అదనపు పసతి

'ఆంధ్రప్రదేశ్' నిర్మాణంద్రష్ట్యా

హైదరాబాదు, జూన్ 17: అక్టోబరు మొదటి తేదీ నుంచి ఇక్కడికి తరలివచ్చే ఆంధ్ర ప్రభుత్వోద్యోగుల పిల్లలకు విద్యాబోధన సౌకర్యాలను ఏర్పాటు చేయడానికివీలుగా హైదరాబాదు రాష్ట్రంలో వృత్తి విద్యాశిక్షణ కేంద్రాలు, ఆర్ట్సు, సైన్సు కళాశాలల్లో విద్యార్థుల స్థానాలను తాత్కాలికంగా పెంచుతారు.

ఇక్కడినుంచి మద్రాసుకు బయలుదేరి వెళ్లిన ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి. ఎస్. రెడ్డి ఈ సమాచారం చెప్పారు. ఇంకా యిటా వివరించారు "ఆంధ్రప్రాంతంనుంచి వచ్చే విద్యార్థులను చేర్చుకోవలసి రావడంవల్ల హైదరాబాదు విద్యార్థులకు ఆయా విద్యాసంస్థలలో ఇదివరకే నిర్ణయించిన స్థానాలకుమా ఇబ్బంది కలగబోదు. హైదరాబాదు ప్రభుత్వాన్ను, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉపాధ్యక్షుడూ ఈ సందర్భంలో చాలా ఉదారంగా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రాంతంనుంచి వచ్చే పిల్లలకు 'ముల్కీ' ధృవపత్రం కావాలని కోరకుండా చేస్తారు."

ఈ ప్రాంతంలోని పిల్లలను విద్యాసంస్థలలో చేర్చుకున్నటే ఆంధ్ర ప్రాంతంనుంచి వచ్చేవారినికూడా చేర్చుకుంటాగు. ఈ సంవత్సరంనుంచే మూడు సంవత్సరాల డిగ్రీ తరగతులను ప్రారంభించాలని హైదరాబాదు కళాశాలలు నిర్ణయించినవి కనుక ఆంధ్ర ప్రాంతంనుంచి ఆర్ట్సు, సైన్సు విద్యార్థులు అంతా ఎక్కువగా ఇక్కడికి రారని అనుకుంటాను. దాదాపు 300 మంది విద్యార్థులు ఆంధ్ర ప్రాంతంనుంచి ఇక్కడికి వస్తారనుకుంటాను. ప్రాథమిక పాఠశాలల్లో చదివేవారూ, సెకండరీ పాఠశాలల్లో చదివేవారి విషయంలో ఎక్కువమంది ఉంటారు."

పోర్చుగీసు అత్యాచారాలు

ఒక కలహపర్తకుని విషాదాంత గాథ

బొంబాయి, జూన్ 19: జాతీయవాదులు, గోవాలోని పోర్చుగీసులపై జరుపుతున్న విప్లవచర్యల ఫలితంగా పోర్చుగీసు పోలీసులు ధైర్యం కోల్పోయి ప్రముఖ వ్యాపారస్తులను అకారణంగా హింసిస్తున్నారని తెలుస్తున్నది. ఈ అజ్ఞాత ఉద్యమపు విషయమై వీరికి ఆచూకీ తెలిసికుండవచ్చునని, వీరు యీ ఉద్యమానికి పరోక్షంగా సహాయ పడుతున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు.

వీరు ఒక ప్రముఖ కలహపర్తకుని అనుమానుసుకుంగా చిత్రవధచేసిన ఉదంతం యిప్పుడే తెలియవచ్చింది.

కాస్త్రో మాంటిరో అనే పోర్చుగీసు పోలీసుఅధికారి యీ నెల 8 వ తేదీ పాయంత్రం అయిదుగంటలకు కృష్ణవాసుడేవ్ పోరబ్ అనే యీ కలహపర్తకుని యింటికి వచ్చాడు. ఇతడు రాయ్‌బందర్ లోని ప్రముఖ వర్తకులలో ఒకడు. అధికారితెంట యింకా కొంతమంది పోలీసులుకూడా ఉన్నారు. ఈ అధికారి, కృష్ణపోరబ్ యింటిలో కాఫీ తీసుకునే మిషతో వచ్చాడు. మాయ, మర్మం ఎరుగని పోరబ్ అతిథిని ఆహ్వానించేందుకు వీధిలోకి వచ్చాడు. వచ్చీ రాబటంతోనే పోరబ్‌ను తీవులో ఎక్కించుకొని పోలీసు స్టేషనుకు తీసుకు వెళ్లారు.

రోజులు గడిచిపోతున్నాయి. వారం రోజులైనా కృష్ణపోరబ్ యింటికి చేరుకోలేదు. వారం రోజుల అనంతరం చావు కబురు దల్లగా చేరింది. పోలీసులు వీరి యింటికి యమదూతల మాదిరిగా వచ్చి, పోరబ్ పాంజిక్ పోలీసు స్టేషనుకు వద్దకు మరణించాడని కబురును తీసుకొని పోయే ఏర్పాటు చేయాలని తెలియజేశారు. కృష్ణపోరబ్ సహజంగా పనిచేసి మరణించాడని ఉన్న ఒక వైద్య పత్రాన్ని గూడా యీ రాక్షసులు దాఖలా చూపించారు.

పోలీసు కథనం అలా ఉంచి కృష్ణ పోరబ్ మరణం విషయంలో మరో రెండు ఉదంతాలు తెలియవచ్చాయి.

పోలీసులు యింట్లో గొడ్డును బాదినట్లు బాదబాది ఆ పేద కాఫీ వంపారని పోలీసు స్టేషనుకు తీసుకుపోయారని తెలియజేశారు. తిలలో తీవ్రభయం కనిపించిందనీ, కుబులతో శరీరం యావత్తూ వణుకుతోందని వీరన్నారు. కొన్ని పట్లు మాత్రం విరిగినట్లు చెపుతున్నారు.

ప్రభుత్వ అధీనంలోని "ఓ హెరాల్డ్" అనే పత్రిక ప్రచురించిన సమాచారం ప్రభుత్వప్రకటనకు పూర్తి విరుద్ధంగా ఉన్నది.

పోరబ్ కైదునుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసు కాల్చి వంపారని యీ పత్రిక 12 వ తేదీన ఒక ప్రకటన చేసింది.

పోరబ్ శవాన్ని దగ్గర బంధువులు మినహా యితరులు చూచేందుకు పోలీసులు అనుమతించలేదు. ఖననం పూర్తి అయ్యేవరకు పోలీసులు కాపలా ఉన్నారు.

ఇలాంటి సంఘటనలు చెదరుగా కాకుండా విస్తృతంగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఇదేరింగా మారోవా లోని 27 మంది ప్రముఖ వర్తకులను పోలీసు స్టేషనుకు తీసుకొని పోయారనీ వీరిలో పదాశిన డాక్టర్‌ను కాల్చి వంపారనీ తెలుస్తున్నది. ఇతరుల సమాచారం తెలియరాలేదు.

ఐకమత్యం అవసరం: శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

1-వ పేజీ 3-వ కాలం తరువాయి

కలపడం అన్నది పూర్తిగా పరిపాలనా సౌలభ్యాన్ని బట్టి జరుగుతుంది. దానిని గురించి ఉద్రేకం, ఆవేశం చెందవలసిన పనిలేదు. కొన్ని నిర్ణయాలు తమకు ఇష్టం లేకపోయినా, ప్రజాస్వామ్య భావంతో వాటిని ఆమోదించాలి"

"పోపలిస్టు పక్షాలన్నీ నిర్మించాలని కాంగ్రెసు కృషి చేస్తోంది. ఇందుకు ప్రతివానికీ తిండి, గుడ్డ మొదలైన అవసరాలను తీర్చడమూ అవసరమే అన్నిటిని నిర్మాణం చేయడమూ ముఖ్యం. ప్రజల సహకారం లేకుండా శాసనాలద్వారా ఒక్క ప్రభుత్వమే వీటి నన్నిటిని సాధించలేదు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుంది. చట్టాలు చేస్తుంది. అంతే. ఈ మార్గానికి సోపలిజం ఏర్పడదు. ఏ కార్యక్రమంలోనైనా కలిగే అవరోధాలను కాసేపాలు తొలగించగలవు. అభ్యుదయ సాధనకు ప్రజలు స్వయంకృషిపైనే ఆధారపడాలి"

ఇరవై సంవత్సరాల వ్యవధి

ఇరవై సంవత్సరాలలో అభ్యుదయ భారతదేశాన్ని రూపొందించగలమని, అంతిమకూ అభివృద్ధి కార్యక్రమాలను సమానంతో అమలు పరచాలనీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ అన్నారు.

కొంతమంది గుర్తించకపోయినా, భారతదేశం పరివర్తన చెందుతోందనీ, చిన్న తప్పులకు కొంతమందికి హాని చేయడం అలవాటయిందనీ, కాని కష్టించి పనిచేసినప్పుడే లక్ష్యాలను సాధించగలమనీ అయన అన్నారు.

కోహిమా వద్ద నాగజాతి దాడి

ఆరుగురు పౌరులకు ప్రాణహాని

షిల్లాంగ్, జూన్ 17: నాగపర్వత ప్రాంతంలో జిల్లా ముఖ్య పట్టణం కోహిమాలో ఈ నెల 18 న అర్ధరాత్రి దౌర్జన్యవాదులు ఆరుగురు పౌరులను చంపివేసినట్లు ఇక్కడికి వార్త వచ్చింది.

అయితే దీన్ని అధికారులు చెప్పారు. ఇంకా ధృవపరచ లేదు.

జూన్ 11 వ తారీకులు కోహిమా సమీపంలో అనే చోట గల గ్రామం మీద దాడిచేసి నాగాలు కొట్టివేశారు. వారికి కనుపించిన ప్రతివాణ్ణీ దోచుకుని, ఆ చోట నుండి వెళ్లిపోయినట్లు పటుకు వెళ్లారు. ఈ దౌర్జన్య దర్శనాలను అరికట్టే, పరిస్థితులు చక్కబరిచేందుకు అస్సాం రైఫిల్ దళం ఆరోజు కోహిమా గ్రామానికి వచ్చింది.

సమయం కనిపెట్టి దౌర్జన్యవాదులు కోహిమా మీద దాడిచేశారు. ఇక్కడి కూడా వారి ఇష్టము వచ్చినట్లు దోచుకొని దగరలో ఉన్న కొండలలోకి పారిపోయినారు. ఈ సంఘటనలో ఆరుగురు పౌరులు చనిపోయినట్లు వార్తలు అందాయి.

కోహిమా గ్రామంలో 14వ తారీకు నాటికి పరిస్థితులు అదుపులోకి వచ్చాయి.

ఒక ఉద్యోగి మృతి

న్యూఢిల్లీ, జూన్ 17: నాగపర్వతాలలో ఈ నెల 14 న దౌర్జన్య వాదులు సాగించిన కాల్పుల ఫలితంగా భారత సైనికోద్యోగి లెఫ్టినెంట్ కల్నల్ చిట్నిస్ తీవ్రంగా గాయపడినారు. ఆయన అనురుసటి రోజు మరణించారు.

బళ్లారి ఉప ఎన్నికలో ఉద్యోగుల ప్రమేయం

రాష్ట్రపతికి విన్నపం

బళ్ళారి, జూన్ 15: రాష్ట్రప్రభుత్వ అధికారులు, పోలీసులు కలిపించుకోటమే బళ్ళారి ఉపఎన్నికలో కన్నడిగ అభ్యర్థి శ్రీ హెచ్. సన్న బసవన్ గౌడ్ గెలవడానికి కారణమని విపరీతంగా రాష్ట్రపతి జాకీర్ హుసేన్‌కు బళ్ళారి జిల్లా ఆంధ్ర సమితి కార్యదర్శి శ్రీ వై. ఎస్. హనుమంతరావు ఒక విన్నపం పంపించారు.

విజ్ఞప్తి ప్రతులను ప్రధాని శ్రీ నెహ్రూకు, భారత ప్రభుత్వ చీఫ్ యాంకళాళు మంత్రి పండిత గోవింద వల్లభ పంతుకు కూడా పంపించారు. ఎన్ని చిక్కులు కలిపించినా, బళ్ళారి నగరం, రూపనగుడి, మోకా తీర్థాలలో ఆంధ్ర అభ్యర్థి శ్రీ ముండ్రూరి గంగప్పకు వచ్చిన వోట్లను బట్టి ఆ ప్రాంతాలలో ఆంధ్రులే అధిక సంఖ్యాకులని విశదమవుతున్నదని కూడా విజ్ఞప్తిలో వివరించారు. ఉపఎన్నిక సందర్భంలో ఆంధ్ర అభ్యర్థికి జరిగిన అన్యాయాలను వివరించుతూ ఎన్నికల కమీషనర్ శ్రీ సుకుమార్ సేన్‌కు ఆంధ్ర అభ్యర్థి దరఖాస్తు చాలులు పోయారని కూడా విజ్ఞప్తిలో ఉన్నది.

డా॥ రాధాకృష్ణన్

లండన్, జూన్ 17: భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు మాస్కోలో అణు శక్తి కేంద్రాన్ని దర్శించారు. అనంతరం లెనిన్-స్టాలిన్ సమాధిమీద పూలకుంచెలు ఉంచారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీ నెహ్రూ హితవు

1 వ పేజీ 7 వ కాలం తరువాయి

కాంగ్రెసువారు తమ కర్తవ్యాన్ని సరిచేర్చాలి. వివిధ వృత్తులను చేసేవారు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు నిజమైన జాతీయ సేవకులు. ఇప్పటికంటే చాలా అధికంగా ఈ తరగతి ప్రజల అభివృద్ధికి కాంగ్రెసు కార్యకర్తలు కృషిచేయాలి."

"కాంగ్రెసు సంస్థ బలహీనం కావడానికి కాంగ్రెసువారే కారణం. కాంగ్రెసువారితో కలిసి ప్రభుత్వోద్యోగులు పనిచేయాలని ఎవ్వరూ భావించడంలేదు. అభివృద్ధి కార్యక్రమాలలో పాలొంటున్నందువల్ల అధికారులు ప్రజల మన్ననలను పొందుతున్నారు. కొంతమంది కాంగ్రెసువారిని చహించలేకపోతున్నారు. అధికారులు తమ కనుగుణంగా పరించాలన్న కొంతమంది కాంగ్రెసువారుల మనస్తత్వం బాగాలేదు. ప్రభుత్వంతో సన్నిహిత సంబంధం లేకుండా, ప్రజల సానుభూతిని పొందుతో, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధంకలుగని రీతిని కాంగ్రెసువారు ప్రవర్తించాలి."

పత్రికలు విదేశీధనం తీసుకొంటూ ఉంటే దేశీయాంగమంత్రి ఏమైనట్లు

మహాసభ నాయకుని ప్రశ్న: పాకిస్తాన్‌ను ఓకంట కనిపెట్టమని హెచ్చరిక

కలకత్తా, జూన్ 17: భారతదేశంలో కొన్ని పత్రికలు విదేశాల నుంచి ధనం తీసుకుని కల్లోలం రెచ్చగొట్టుతూ వుంటే, దేశీయాంగమంత్రి చూస్తూ ఏంచేస్తున్నారని హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ యన్. సి. ఛటర్జీ ప్రశ్నించారు.

మహారాష్ట్రులపైనా, మహా పంజాబ్ సమితిపైనా మత సంస్థలు, అభ్యుదయ విరోధికులు అంటూ ప్రజల సమక్షంలో ఆరోపణలు చెయ్యడం, కేవలం అధిష్ఠానవర్గం చేసిన పొరపాట్లను కప్పి పుచ్చుకోడానికి, ప్రజలలో అపోహలు కలగ చెయ్యడానికే నని శ్రీ ఛటర్జీ విమర్శించారు.

పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న పంజాబ్ రాష్ట్రం బలియు మెవది ఏర్పడాలనే మహా పంజాబ్ సమితి కోరుతోందన్నారు. ఫజులాలీ సంఘం సూచనను యథాతథంగా అమలు జరపమనే వారు కోరుతున్నారు.

ప్రాంతీయ సంఘాన్ని గురించి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆశాలేనే సంప్రదించారు కాని మహా పంజాబ్ సమితిని సంప్రదించనే లేదన్నారు.

బొంబాయి నగరాన్ని మహారాష్ట్రులో చేర్చాలంటూ ఫజులాలీ సంఘ సభ్యులైన పండిట్ కుంజ్రూ ఆభిప్రాయాన్ని గుర్తుకు తెస్తూ, పార్లమెంటు పరిశీలక సంఘం ఇంకా ఈ విషయం పరిశీలిస్తూ ఉండగా బొంబాయిపై తుది నిర్ణయం చేసే హక్కు, అధికారం ప్రధాని శ్రీ నెహ్రూకు లేదని శ్రీ ఛటర్జీ అన్నారు.

బెంగాల్-బీహార్ సరిహద్దుల పునర్విభజనలో ప్రభుత్వ నిర్ణయము బెంగాలీలకు సంతృప్తి కలిగించలేదన్నారు.

తూర్పుపాకిస్తాన్ నించి వేలాదిగా వస్తున్న శరణార్థుల సమస్య బెంగాల్‌కు లేదని సమస్యగా పరిగణించిందన్నారు.

కాశ్మీరు, గోవా, శరణార్థుల పునరావాసం, ప్రణాళిక, వంటి సమస్యల విషయంలో అన్ని రాజకీయపక్షాలూ ఒక మాటపై నిలబడడం అవసరం అన్నారు.

పాకిస్తాన్ ఆయుధబలం నిర్మించుకుంటుంది. కాశ్మీరుపై పాకిస్తాన్‌లోయు దాడులు పెరుగుతున్నాయి. ప్రజల హృదయపూర్వక సహకారంతో దేశాన్ని సైనికాయత్తం చేసేకాని దేశానికి ఘోరవిపత్తు తప్పదని శ్రీ ఛటర్జీ హెచ్చరించారు.

వలసలంటే దేవునికి గిట్టదా?

సైప్రస్ అడవుల్లో బ్రిటిష్ సైనికులు దగ్ధం

నికోసియా, జూన్ 17: సైప్రస్ ఆగ్నేయప్రాంత అరణ్యాల్లో చెలరేగిన ఒక కారుచిచ్చులో ఆశ్చర్యకరంగా బ్రిటిష్ సైనికులు దగ్ధమైపోయారు. జేబు భక్తులను తుడిచిపెట్టటానికి బ్రిటిష్ ప్రభుత్వం తమ సైన్యాలను యిక్కడ విశేషంగా కేంద్రీకరించారు.

మహాపంజాబ్‌కు సిక్కుల ప్రాతికూల్యం

గ్యానీకర్తార్‌సింగ్ హెచ్చరిక

అమృతసర్, జూన్ 17: మహాపంజాబ్ నిర్మాణంకోసం జరుగుతున్న ప్రచారాన్ని ప్రభుత్వం అరికట్టలేకపోయింది. ఈ కార్యక్రమాలు సిక్కులకు హానికరమైనవి అవమానపరుస్తున్నాయి. అకాలీదళం దీనికి ప్రతిగా ఉద్యమాన్ని కొనసాగిస్తుంది." అని శిరోమణి అకాలీదళ ప్రధాన కార్యదర్శి గ్యానీకర్తార్ సింగ్ హెచ్చరించారు.

అకాలీదళాన్ని కాంగ్రెసుతో లీనం చేయాలన్న సర్దార్ కైరాలా ప్రతిపాదనను ఉదాహరిస్తూ, వీరు చాలా తొందరపడ్డారని గ్యానీకర్తార్ సింగ్ అన్నారు. సిక్కులను మత, రాజకీయ ప్రయోజనాలు అని రెండు భాగాలు చేయడం సంబంధంగలవి. వీటిని వేరుచేయటానికి అవకాశంలేదు. ఈ సిక్కులను రక్షించే నిమిత్తం సిక్కుల కందరూ ప్రాతినిధ్యం వహించే అకాలీదళాన్ని యథాతథంగా ఉంచాలని శిరోమణి అకాలీదళ కార్యవర్గం నిర్ణయించింది.

ఈ సమావేశానికి అకాలీదళ అధ్యక్షుడు మాస్టర్ తారాసింగ్ అధ్యక్షత వహించారు. అకాలీదళం కాంగ్రెసులో చేర్చాలని పెప్సూ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ గ్యానీసింగ్ రాకేవాలా లోగడ సూచించారు. ఈ ప్రతిపాదనను చాలసున్నత గంటలపేపు చర్చించిన తర్వాత కార్యవర్గం పై నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

మూడు వందల మందికి గాయాలు

హోషియార్పూర్, జూన్ 17: మహాపంజాబ్ వాదుల ఊరేగింపును చెదరగొట్టటానికి పోలీసులు లాఠీ ప్రయోగం చేశారు. ముగ్గురు కార్యకర్తల అరెస్టుకు నిరసనగా ఈ ఊరేగింపు జరిగింది.

తొమ్మిది మంది పోలీసులకు గాయాలు తగిలాయి. పోలీసులు 45 మందిని నిర్బంధంలో ఉంచారు.

ఈ సంఘటనలో మూడువందల మంది గాయపడ్డారని తెలియవస్తున్నది.





పటాన్ చెరువులో జాతీయ వ్యవస్థాపక సేవకుల ప్రాముఖ్యంపై శ్రీ బూర్గుల రామకృష్ణరావు ప్రసంగించారు.

ఈ నెల 15 న నేడిన హైదరాబాదు ముఖ్యమంత్రి డాక్టరు బూర్గుల రామకృష్ణరావు పటాన్ చెరువులో జాతీయ వ్యవస్థాపక సేవా శిబిరానికి ప్రారంభోత్సవం జరిగారు. వ్రక్కన మెత్వానీతో నిలబడి ఉన్నవారు మెదక్ జిల్లా కలక్టరు శ్రీ విశాల్.



ఇటీవల ఆంధ్ర వ్యవసాయమంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డికి తిరుపతి గ్రామపంచాయితీ అధ్యక్షులు శ్రీ అంబా వెంకటేశ్వరరావు సన్మానం చేశారు.



కొత్తపల్లి పురపాలకసంఘ ఉపాధ్యక్షులు శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి పట్టణపు పేదలకు బట్టలు పంచారు. పక్కన వరుసలో, ఇంజనీరు, పురపాలక కార్యాలయోద్యోగులు పాల్గొన్నారు.

డెహ్రాడూన్‌లో విద్యార్థి సైనిక శిక్షణశాల ఉద్యోగులకు వందిమందికి ఒక నెలపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అందులో ఉత్తీర్ణులుగా నిర్ణీతులైన లెఫ్టినెంట్ ఆర్. జి. మిగిచ్‌కు రక్షణ వ్యవస్థ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి రజతపతకాన్ని ఇస్తున్నారు.

శ్రీ శ్రీ (శ్రీ మారాతు వరసింహారావు కంచు విగ్రహాన్ని పేరేల పూడిలో శ్రీయస్. జి. రంగా ఆవిష్కరించారు. ఈ ఉత్సవంలో కాపవత్సల్యులు శ్రీ పురుషోత్తమ (శ్రీరాములు. శ్రీయుతులు యార్లగడ్డ వెంకటరావు, యాదవర్షి (శ్రీరాములు చౌదరి, శ్రీయుతులు రామస్వామి చౌదరి, మారాతు సుబ్బారావు, కె. జగ్గారావు మొదలైనవారు పాల్గొన్నారు.

జాతివివక్షత పద్దు

ఆఫ్రికా సమావేశ తీర్మాన-

పలిమ (బ్యాపాలాండ్) జూన్ 17. తూర్పు, మధ్యఆఫ్రికా రాజ్యాలలోని జాతుల మధ్య టి పి వైషమ్యం చేయ కూడదని (ప్రభుత్వాలు చదువుకోవాలని శ్రీ ఫ్రికాన్ ఆఫ్రికా సదస్సులో తీర్మానించారు.

ఈ సదస్సులో బెల్జియం, ఆసియా ఆఫ్రికా రాజ్యాలకు చెందిన 150 మంది (ప్రతినిధులు పాల్గొన్నారు. జాతివివక్షత రద్దుచేయాలనీ, ఇందుకు తూర్పు, మధ్య ఆఫ్రికా రాజ్యాలలోని జాతుల మధ్య టి పి వైషమ్యం చేయడానికి ఆయా (ప్రభుత్వాలు కృషిచేయాలనీ పిలుపు ఏకగ్రీవంగా తీర్మానించారు. పిలుపుకనుగుణంగా ఒక శాశ్వత సంస్థ ఉండాలనీ అధికారభాష ఇంగ్లీషుగా ఉండాలనీ కూడా వీరు తీర్మానించారు.

లోక్ సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారికి జూన్ 16 న మద్రాసు కార్పొరేషన్ పౌరసన్మానం చేసింది.— డా॥ కె. ఎస్. రావు, (శీఅయ్యంగారు, మేయరు శ్రీ రామకాదయ్యర్, డిప్యూటీ మేయర్ డా॥ కె. వి. స్వామి, శ్రీమతి అమ్ముస్వామినాథన్ (ప్రభృతులు.

విదేశీ వ్యాపారం ప్రభుత్వసంస్థలద్వారా సాగవచ్చు

న్యూఢిల్లీ, జూన్ 18; (ప్రభుత్వం ఇంతవరకూ వ్యాపారస్తులను వారి వ్యాపారాన్ని (ప్రభుత్వ వ్యాపార వ్యవస్థల ద్వారా నడిపించుకోవలసిందిగా ఒత్తిడి చెయ్యలేదనీ, కానీ ముందుముందు ఈ విషయమైన తగు నిర్ణయాలను చెయ్యక తప్పదని శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు వివరించారు.

"మేము ఎప్పుడూ ఎవ్వరినీ ఒత్తిడి చేయలేదు. ఇంతవరకు అలాగుంటే మాకు బాగుంటుంది. కాని ఇట్లా చేస్తే కాలం వెలగూడా చెయ్యలేము. ముందు చెయ్యబోయే ఇదివిమర్శలు సూచనలు చేస్తూనుంటాం కదా" అని చెప్పారు.

"(ప్రభుత్వం స్వయంగా వ్యాపారం సంస్థను పెట్టడంవల్ల, పూర్వకంటే వ్యాపార విషయాలలో నే గాక, తుది పదార్థాలను సమకూర్చడంలోనూ విషయంలోగూడా గుణవృద్ధి పనిచేయగల అవకాశం కల్గుతున్నది. ఈ వ్యాపార సంస్థ 18 మేలో స్థాపించిన దగ్గరనుంచి ఈ సంస్థ పనులూడా బాగానే కొనసాగుతున్నవి. పాకిస్థాన్ నుంచి జిప్సం కొనేందుకు మొదటి పంపిణీ చెయ్యడం పూర్తి అయింది. ఇతర విదేశీ విషయాలను ముఖ్యంగా పాకిస్థాన్ నుంచి ఈ సంస్థ చూస్తూ వుంటుంది. (ప్రస్తుతం జపానుతోను, రష్యాతోను మంతనాలు జరుగుతున్నవి. రష్యాకు తూర్పుదగ్గర నుంచి కొన్నవి, చేతికి వచ్చినవి, ఉన్నవి పనులు సాధ్యమైనవి కొనాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటివిషయాలు త్వరలో పనులు జరుగుతున్నాయి." అని చెప్పారు.

మరొక అల్యూమినియం కర్మాగారం

త్వరలో ప్రభుత్వంచే స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 18: త్వరలోనే భారతదేశంలో ఇంకో అల్యూమినియం కర్మాగారాన్ని నిర్మించడానికి ఆలోచనలు జరుగుతున్నాయి. దీన్ని పూర్తిగా ప్రభుత్వమే స్థాపిస్తుంది.

వ్యాపారస్తుల రంగంలో ఒక కర్మాగారాన్ని హీరాకుడ్ వద్ద స్థాపించాలని అనివార్యత నిర్ణయం జరిగింది.

ఇప్పుడు ఈ గండో కర్మాగారాన్ని ఎక్కడ పెట్టాలో ఇంకా తేల్చలేదు.

మూడు శాఖలుగా విభజన

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖను మూడు విభాగాలు చేసి, ముగ్గురు మంత్రుల క్రింద ఆ మూడు భాగాలను వుంచుతారు. ఈ ఎర్పాటు రెండోపంచవర్ష ప్రణాళిక కాలంలో అమలు పరుస్తారు. ఈ విషయాన్ని శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పార్లమెంటులో ప్రకటించారు.

ఇందులో (పస్తుత విభాగంక్రింద (ప్రభుత్వం స్థాపించిన పరిశ్రమల సంస్థలు పనిచేస్తూవుంటాయి. ఒక్కొక్క విభాగం విధులు ఇలా వుంటాయి: ఒకవిభాగం భారీపరిశ్రమల వ్యవహారాలను చూస్తూ, మూడు మూడు జరగవలసివున్న పరిశ్రమల అభివృద్ధికి (పోది చేస్తూ వుంటుంది. ఇంకొకటి (ప్రజల జీవితప్రమాణం పెరుగుతున్నకొద్దీ అవసరమయ్యే వస్తువులకు పరిశ్రమలు పెంచి చూస్తూవుంటుంది. మరొకటి, అవసరమైన దిగుమతి, అవసరమైన ఎగుమతులను గూర్చి చూస్తుంది.

ప్రభుత్వ టెక్నికల్ పరీక్ష ఫలితాలు

ఏప్రిల్ 1956 లో జరిపిన ఆంధ్ర టెక్నికల్ పరీక్ష ఫలితాలు.

టైపురైటింగ్ (ఇంగ్లీషు)

లోయర్ గ్రేడ్

ఖరంపురం: 11 13 24 28 29 31 38 48.

శ్రీకాకుళం: 83 87 88 74 78 79 80.

విశాఖపట్నం: 154 164 178 175 177 178 179 182 189 191 193 194 199 205 206 208 209 216. 225 264 268 287 289 290 291 313 314 316 318 319 320 321 326 327 352 354 359 364 366 369 373 377 381 387 391 417 427.

విజయనగరం: 582 584 589 540 550 551 556 581 586 594 596 597 623 638 640 675.

కాకినాడ: 689 690 691 697 699 700 704 706 707 718 715 752 754 755 756 768 774 777 783 785 789 792 795 847 852 860 861 863 891 895 898 929 933 935 937 938 939 940 944 945 949 956 957 964 966 988 989 991 997 999 1012 1013 1016 1019 1029 1042 1045 1061 1066 1068 1069.

రాజమండ్రి: 1110 1111 1114 1116 1117 1120 1136 1137 1142 1147 1149 1150 1172 1173 1177 1181 1183 1184 1185 1168 1208 1245 1250 1252 1253 1265 1291 1306 1308 1310 1311 1312 1315 1316 1318 1319 1326 1327 1333 1337 1348 1349 1352 1366 1373 1377 1380 1383 1387 1388 1391 1393 1401 1405 1415 1452 1570 1488.

అమలాపురం: 1587 1591 1598 1602 1604 1605 1614 1620 1622 1624 1627 1641 1642 1645 1658 1659 1668 1683 1688 1690 1695 1701 1707 1708.

ఏలూరు: 1728 36 41 42 43 66 76 99 1813 14 20 44 49 50 53 19 60 63 70 71 74 76 78 87 93 99 1900 03 04 06 10 50 2016 19 33 36 42 45 52 53 56 59 67 73 74 77.

బందరు: 21779 85 94 95 2200 36 51 54 55 63 64 71 73 88 89 90 93 98 99 2801 03 04 13 14 19 55 56 58 64 65 67 71 79 82 2427 28 30 50 51 74 77 78 79 84 87 96 2501 04 06 11 28 30 33 35 46 50 88 2617.

విజయవాడ: 2670 74 76 80 81 82 83 84 85 86 88 89 90 92 93 96 99 2709 10 16 23 25 38 40 54 55 62 2835 39 40 42 44 45 46 54 58 59 61 62 63 68 84 91 96 97 2900 01 07 19 26 27 33 47 49 57 60 64 66 67 68 78 81 84 90 91 3000 01 26 34 37 47 48 59 70 74 80 3105 12 13 14 17 19 22 24 25 29 31 34 35.

బాపట్ల: 3378 81 87 69 92 95 3400 01 04 13 16 17 18 19 25 27 56 58 59 60 62 67 71 72 75 81 82 3500 01 02 05 09 16 41 61 62 70 3607 09 19 22 24 27 29 34 51 53 57 58 59 74.

గుంటూరు: 3739 3746 3759 3769 3770 3773 3776 3778 3779 3783 3784 3786 3788 3794 3796 3798 3799 3800 3801 3804 3828 3863 3864 3868 3875 3879 3883 3896 3897 3899 3901 3917 3923 3924 3926 3933 3936 3942 3943 3944 3947 3950 3951 3989 3992 3995 3996 3997 3999 4000 4001 4003 4006 4010 4011 4015 4017 4019 4020 4023 4025 4029 4030 4031 4032 4033 4034 4067 4069 4070 4071 4078 4079 4083 4085 4093 4103 4106 4113 4116 4118 4121 4125 4126 4145 4150 4155 4161 4162 4163 4168 4170 4182 4183 4184 4198 4203 4204 4206 4239 4241 4245 4246 4247 4249 4251 4254 4256 4259 4269 4282 4283 4287 4289 4290 4291.

కర్నూలు: 4439 4442 4443 4444 4446 4447 4448 4449 4460 4468 4469 4492 4493 4495 4499 4508 4509 4522 4529 4532 4682 4686 4588 4602 4603 4617 4618. 4619 4620 4625.

కడప: 4715 4720 4726 4727 4729 4730 4731 4733 4737 4739 4740 4741 4748 4748 4758 4760 4770 4772 4773 4775 4779 4781 4784 4788 4828 4858 4860 4865 4867 4869 4872 4873 4876 4883 4887 4891 4895 4896 4928 4907 4934 4947 4950 4951 4952 4911 4972 4974 4977 4978 4979 4987 4989 4995 4996 5028 5026 5029 5044 5045 5047 5049 5052 5054 5058 5059 5061 5073 5075 5076 5077 5078 5080 5081 5082 5085 5119 5134 5135 5141.

అనంతపురం: 5198 5207 5313 5316 5319 5366 5367 5368 5377 5378 5379 5380 5383 5384 5387 5388 5390 5393 5394 5396 5397 5411 5416 5420 5422 5429 5430 5437 5439 5441 5443 5453 5454 5455 5456 5457 5458 5459 5464 5472 5474 5490 5495 5496 5497 5498 5509 5510 5514 5516.

కడప: 5575 5577 5580 5581 5583 5585 5586 5601 5620 5623 5630 5673 5675 5676 5679 5680 5691 5693.

చిత్తూరు: 5760 5764 5768 5771 5774 5781 5784 5785 5786 5787 5788 5791 5792 5797 5799 5801 5802 5803 5807 5811 5812 5813 5816 5817 5821 5823 5824 5828 5829 5830 5831 5832 5833 5834 5836 5837 5838 5840 5844 5868 5890 5891 5892 5893 5895 5897 5900 5901 5902 5903 5904 5907 5908 5911 5913 5914 5915 5917 5918 5919 5921 5922 5924 5927 5928 5931 5936 5938 5939 5940 5942 5943 5991 5994 6006 6010 6013 6015.

టైపురైటింగ్ (ఇంగ్లీషు)

హైయర్ గ్రేడ్

ఖరంపురం: ఎవ్వరూ లేరు.

శ్రీకాకుళం: 87 89.

విశాఖపట్నం: 144 232 234 235 237 238 241 246 249 250 251 256 257 302 306 329 332 334 337 338 340 440 445 446.

విజయనగరం: 606 610 611 614 615 621 649 652.

కాకినాడ: 728 729 807 814 815 818 819 824 826 830 874 875 877 881 882 886 887 906 975 978 1006 1020 1040 1041 1079 1080 1081 1083.

రాజమండ్రి: 1156 1160 1164 1165 1191 1195 1196 1198 1235 1237 1238 1239 1255 1257 1260 1273 1274 1303 1305 1382 1423 1426 1428 1429 1430 1487 1441 1465 1472.

అమలాపురం: 1675 1678 1712 1714 1715 1717.

ఏలూరు: 1724 1755 1756 1758 1773 1789 1830 1918 1923 2039 2085 2087 2090 2095 2100 2101 2104 2105 2108 2109 2111 2123 2125 2127.

బందరు: 2201 2224 2230 2335 2337 2398 2399 2401 2407 2408 2415 2450 2463 2464 2470 2516 2518 2520 2523 2524 2552 2562 2594 2595 2596 2615.

విజయవాడ: 2763 2771 2779 2781 2791 2798 2802 2816 2819 2821 2825 2869 2879 2881 2908 2910 2914 2940 2970 2977 3023 3033 3036 3037 3065 3147 3153 3154 3158 3159 3165.

బాపట్ల: 3434 3437 3445 3484 3485 3488 3490 3491 3492 3493 3494 3527 3528 3548 3550 3600 3677 3678 3681 3685 3688 3691 3694 3696.

గుంటూరు: 3758 3806 3808 3812 3814 3817 3818 3826 3828 3829 3834 3835 3838 3840 3841 3844 3908 3911 3913 3956 3957 3958 3963 3970 4037 4039 4043 4047 4050 4054 4056 4058 4061 4062 4157 4186 4296 4297 4298 4304 4320 4322.

కర్నూలు: 4465 4466 4469 4470 4471 4482 4483 4485 4542 4545 4550 4551 4562 4567 4594 4598 4626 4627.

కడప: 4797 4798 4799 4804 4808 4820 4821 4722 4899 4902 4915 4917 4924 4957 5002 5005 5007 5008 5010 5033 5038 5062 5089 5149 5159.

అనంతపురం: 5331 5338 5341 5347 5351 5402 5405 5520 5526 5527.

కడప: 5607 5608 5611 5614 5657 5699.

చిత్తూరు: 5847 5855 5866 5873 5958 5965 5967 5974 5978 5988 5996.

టైపురైటింగ్ (తెలుగు)

లోయర్ గ్రేడ్

విశాఖపట్నం: 258 259 260.

కాకినాడ: 721 788 789 794 805 808.

రాజమండ్రి: 1422

ఏలూరు: 1729 1732 1743 1744 1755 1757 1766 1768 1900 1901 1912 1914 1915.

బందరు: 2226 2273 2340 2341 2342 2368 2387 2387 2392 2409 2411 2412 2418 2480 2387 2471.

(2 వ పేజీ చూడండి)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by Sri Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St. Madras-1, Editor S. Sambhu Prasad.